వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం – మననేత్రం
Follow
పేజీలు 10
బుధవారం, డిసెంబరు 24, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## దూసుకెళుతున్న పసిడి ధర



బంగారం ధరలు సరికొత్త రికార్డులు సృష్టిస్తూ సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరుతున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం సాయంత్రానికి 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,40,820 పలికి, సరికొత్త ఆల్ టైమ్ గరిష్ఠాన్ని నమోదు చేసింది. పసిడి ధరల పరుగు దేశవ్యాప్తంగా ఇదే రీతిలో కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర ఒక్కరోజే రూ.2,650 పెరిగి రూ.1,40,850కి చేరింది. ఈ ఒక్క ఏడాదిలోనే పసిడి ధర ఏకంగా రూ.61,900 మేర పెరగడం గమనార్హం. 2024 డిసెంబర్ 31న రూ.78,950గా ఉన్న ధర, ఇప్పుడు 78 శాతం వృద్ధితో లక్షన్నర రూపాయల మార్కు దిశగా దూసుకెళుతోంది.

## జవాబుదారీతనం లేకపోతే
# చర్యలు తప్పవు

**పనితీరులో మార్పు రావాల్సిందేనని అధికారులకు సీఎం రేవంత్ హెచ్చరిక**

**ప్రతి మూడు నెలలకు స్వయంగా సమీక్ష.. నెలవారీగా సీఎస్ పరిశీలన**

**జనవరి 31 నుంచి పూర్తిగా ఈ-ఫైలింగ్ అమలు**

**అద్దె భవనాలకు గుడ్‌బై.. ప్రభుత్వ కార్యాలయాలన్నీ సొంత భవనాల్లోనే**



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో పనితీరు మెరుగుపడాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అధికారులంతా జవాబుదారీతనంతో పనిచేయాలని, నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించకపోతే కఠిన చర్యలు తప్పవని ఆయన తేల్చిచెప్పారు. మంగళవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుతో కలిసి అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, సీఎంవో అధికారులతో సీఎం మూడు గంటలకు పైగా సమావేశమయ్యారు. అన్ని శాఖల కార్యదర్శుల పనితీరును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతినెలా సమీక్షిస్తారని, తాను ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వయంగా సమీక్షిస్తానని సీఎం ప్రకటించారు. ఐఏఎస్ అధికారులు పదిరోజులకు ఒకసారి తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం లేకపోతే ఎంతటి కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ఫలితాలు రావని ఆయన స్పష్టం చేశారు.

**'తెలంగాణ రైజింగ్-2047' అమలే లక్ష్యం**

గత రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో కొన్ని కీలక విజయాలు సాధించిందని సీఎం తెలిపారు. గతంలో కీలక శాఖలకు స్పష్టమైన విధానాలు లేకపోవడంతో సమస్యలు ఉత్పన్నమయ్యాయని,

(మిగతా 2వ పేజీలో)



## ఫోన్ ట్యాపింగ్ కేసులో
# కేసీఆర్‌కు సమన్లపై సిట్ ఆలోచన

**హరీశ్‌రావు పాత్రపై కూడా విచారణకు సిద్ధమవుతున్న దర్యాప్తు బృందం**

**'అంతిమ లబ్ధిదారులు ఎవరు?' అన్న కోణంలో విచారణ వేగం**

**ప్రభాకర్‌రావు పునర్నియామకమే కేసుకు కీలక ఆధారంగా మారే అవకాశం**

**శాసనసభ సమావేశాల తర్వాత నోటీసుల జారీపై చర్చ**

హైదరాబాద్: ఫోన్ అక్రమ ట్యాపింగ్ వ్యవహారంలో దర్యాప్తు కీలక దశకు చేరింది. ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసే అంశాన్ని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సీరియస్‌గా పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కేసుకు తార్కిక ముగింపు ఇవ్వాలంటే రాజకీయ స్థాయిలోని కీలక నిర్ణయాలపై స్పష్టత అవసరమని సిట్ భావిస్తున్న నేపథ్యంలో, మాజీ మంత్రి హరీశ్‌రావును కూడా విచారించే దిశగా ఆలోచన జరుగుతున్నట్లు తెలుస్తోంది. శాసనసభ సమావేశాల అనంతరం వీరిద్దరికీ సమన్లు జారీ చేసే అవకాశముందని సమాచారం. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్‌రావు విచారణలో కీలక ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ చర్యలు తన వ్యక్తిగత నిర్ణయం కాదని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే జరిగాయని ఆయన చెబుతుండగా, ఆయా ఉన్నతాధికారులు మాత్రం అటువంటి ఆదేశాలు ఇవ్వలేదని ఇప్పటికే వాంగ్మూలాలు ఇచ్చారు. దీంతో బాధ్యత ఎవరిది అన్న అంశంపై దర్యాప్తు మరింత లోతుగా సాగుతోంది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌లో ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన సమీక్ష కమిటీ సభ్యుల వాంగ్మూలాలు కూడా దర్యాప్తులో కీలకంగా మారాయి. ప్రతి సమీక్ష సమావేశానికి ప్రభాకర్‌రావు వేల సంఖ్యలో ఫోన్ నంబర్ల జాబితాలను తీసుకొచ్చేవారని, అవి నిజంగా

(మిగతా 2వ పేజీలో)



## సుప్రీంకోర్టుకు ముగ్గురు
# కొత్త ఏఎస్‌జీలు

**దవీందర్ పాల్ సింగ్, అనిల్ కౌశిక్, రవీంద్ర కనకమేడలలకు బాధ్యతలు**

## అరెస్టు బెదిరింపులు నన్ను ఆపలేవు ::: హరీశ్‌రావు

**ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో రాజకీయ కక్ష సాధింపు జరుగుతోందని ఆరోపణ**

**నోటీసులు, అరెస్టులు వస్తే మరింత ఉత్సాహంగా పనిచేస్తానని స్పష్టం**



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో తమపై అక్రమ కేసులు బనాయిస్తూ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుకు పాల్పడుతోందని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాలు ముగియగానే తనకు నోటీసులు ఇస్తారనే ప్రచారం సాగుతోందని

(మిగతా 2వ పేజీలో)



## డిసెంబర్ 31న మద్యం దుకాణాలకు అర్ధరాత్రి 12 గంటల వరకు అనుమతి

**బార్లు, క్లబ్బులు, ఈవెంట్‌లకు అర్ధరాత్రి ఒంటి గంట వరకు అనుమతి**

**జీవో విడుదల చేసిన తెలంగాణ ఎక్సైజ్ శాఖ**



## హెచ్-1బీ వీసాలపై ట్రంప్ సంచలన నిర్ణయం

**లాటరీ విధానానికి స్వస్తి.. జీతం, నైపుణ్యాల ఆధారంగా ఎంపిక**

**2027 ఆర్థిక సంవత్సరం నుంచి కొత్త నిబంధనల అమలు**

**భారతీయ నిపుణులపై ప్రభావం చూపే అవకాశం**

## సభకు దూరంగా ఉంటే ప్రతిపక్ష బాధ్యత ఎలా నిర్వర్తిస్తారు?

**రెండేళ్లు అసెంబ్లీకి రాని కేసీఆర్‌పై డిప్యూటీ సీఎం భట్టి తీవ్ర విమర్శలు**

**ఫాంహౌస్ నుంచి వచ్చి దిగజారుడు ఆరోపణలు సరికావని వ్యాఖ్య**

**ప్రజా సంక్షేమమే ప్రభుత్వ బలం.. ఎన్నికల ఫలితాలే నిదర్శనం**

**పెట్టుబడులు, అభివృద్ధి చూసి భయంతోనే విమర్శలు: భట్టి ఆరోపణ**



సత్తుపల్లి/తల్లాడ: రెండేళ్లుగా అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు నిర్వర్తించకుండా ప్రజలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కేసీఆర్ ఇప్పుడు బయటకు వచ్చి అసత్య ఆరోపణలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా మండిపడ్డారు. దిగజారుడు భాషతో ప్రభుత్వంపై

(మిగతా 2వ పేజీలో)



## నల్లగొండ నుంచే నదీ జలాల అన్యాయంపై పోరు

**పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కాంగ్రెస్ అడ్డుకుంటోంది: కేటీఆర్**

**కేసీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము ప్రభుత్వానికి లేదు**

**ధైర్యముంటే పరిషత్, సహకార ఎన్నికలు నిర్వహించాలి**

నల్లగొండ : రాష్ట్రానికి నదీ జలాల విషయంలో జరుగుతున్న అన్యాయంపై నల్లగొండ నుంచే పోరాటాన్ని ప్రారంభిస్తామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ప్రకటించారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే అడ్డుకుంటోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. డీపీఆర్‌ను కేంద్రం తిరిగి పంపిన అంశంపైనా సీఎం రేవంత్‌రెడ్డి మౌనం పాటించడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. మంగళవారం నల్లగొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ తరఫున

(మిగతా 2వ పేజీలో)

# జవాబుదారీతనం లేకపోతే చర్యలు తప్పవు



వాటిని గుర్తించి ఇంధన, విద్య, నీటిపారుదల, ఆరోగ్యం, పర్యాటక శాఖలకు ప్రత్యేక విధానాలు రూపొందించామని చెప్పారు. రాష్ట్రానికి స్పష్టమైన దిశ ఉండాలన్న ఉద్దేశంతో 'తెలంగాణ రైజింగ్%-%2047' విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసినట్లు గుర్తు చేశారు. విజన్ అంటే కేవలం ప్రచారానికి మాత్రమే అన్న అపోహను తొలగిస్తూ, అందులో పేర్కొన్న ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని సీఎం స్పష్టం చేశారు. కార్యదర్శులు ప్రతి నెల సీఎస్‌కు నివేదికలు సమర్పించాలన్నారు. వాటిపై సీఎస్ శాఖల వారీగా సమీక్షించి సీఎంకు నివేదిక ఇవ్వాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో శాఖల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక మెకానిజం రూపొందించుకోవాలని సూచించారు.

### ఉద్యోగుల వివరాలు పూర్తి స్థాయిలో ఇవ్వాలి

రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, పార్ట్‌టైమ్ ఉద్యోగులు కలిపి దాదాపు 10 లక్షల మంది పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. వీరందరికీ సంబంధించిన పూర్తి వివరాలను జనవరి 26లోగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించాలని కార్యదర్శులను ఆదేశించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయో లేదో శాఖాధిపతులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగేందుకు వీల్లేదని సీఎం తేల్చిచెప్పారు. జనవరి 26లోగా అద్దె భవనాలను ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని ఆదేశించారు. ఖాళీ భవనాలు లేనిచో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి సొంత భవనాల నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలోని 113 మున్సిపల్ కార్యాలయాలకు సొంత భవనాలున్నాయా లేదా అన్న వివరాలతో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాలకు తప్పనిసరిగా సొంత భవనాలు ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని సీఎం హామీ ఇచ్చారు.

### కేంద్ర నిధుల వినియోగంపై దృష్టి

కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) ద్వారా వచ్చే నిధులను అన్ని శాఖలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రం 40 శాతం వాటా చెల్లిస్తే, కేంద్రం 60 శాతం నిధులు ఇస్తోందని, దీని ద్వారా సుమారు రూ.3 వేల కోట్ల వరకు తెచ్చుకునే అవకాశం ఉందన్నారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి కేంద్ర శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అనుమతులు, పెండింగ్ అంశాల వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, వాటి పురోగతిని ప్రతి వారం సమీక్షించాలని ఆదేశించారు. జనవరి 31లోగా అన్ని శాఖలు పూర్తిస్థాయిలో ఈ%-%ఫైలింగ్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఇకపై కాగితాల ఫైళ్లతో తిరిగే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు.

### విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి

కోర్ అర్బన్ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. కార్పొరేట్ స్థాయిలో సర్కారు స్కూళ్లలో హాజరు పెంచేందుకు రవాణా సదుపాయం, బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాలను మరింత సమర్థంగా అమలు చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న టీచింగ్ హాస్పిటళ్లను అత్యుత్తమ వైద్య సేవల కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని, వాటిని ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్‌తో అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు సమన్లపై సిట్ ఆలోచన

మావోయిస్టుల కదలికలపై నిఘా ఉంచేందుకు సంబంధించినవేనా అని నిర్ధారించుకునే సాంకేతిక వసతులు తమ వద్ద లేవని వారు తెలిపారు. ఎస్ఐబీ ప్రతిష్ఠను నమ్మి ప్రభాకర్‌రావు చెప్పిన వివరాలనే ఆధారంగా తీసుకున్నట్లు వెల్లడించారు. అయితే మావోయిస్టులతో సంబంధం లేని న్యాయమూర్తులు, జర్నలిస్టులు, రాజకీయ నాయకుల ఫోన్లు ఎందుకు ట్యాప్ చేయాల్సి వచ్చిందన్న ప్రశ్నకు ఇప్పటివరకు సరైన సమాధానాలు రాకపోవడాన్ని సిట్ గమనిస్తోంది. ఈ నేపథ్యంలో అక్రమ నిఘా వెనక ఉన్న అసలు అవసరం ఎవరిది అన్నదే ఇప్పుడు దర్యాప్తు కేంద్రబిందువుగా మారింది. ప్రభాకర్‌రావు ఎందుకు ఈ స్థాయిలో రాజకీయ నిఘా పెట్టాల్సి వచ్చిందన్న అంశాన్ని తేల్చగలిగితే, ఈ వ్యవహారంలో లబ్ధి పొందిన వారు ఎవరో స్పష్టమవుతుందని సిట్ భావిస్తోంది. అదే క్రమంలో ఆయన ఉద్యోగ విరమణ అనంతరం కూడా కీలక బాధ్యతల్లో కొనసాగించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఉద్యోగ విరమణ పొందినప్పటికీ ప్రభాకర్‌రావును ఎస్ఐబీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా కొనసాగించడం, అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ఇంటెలిజెన్స్ విభాగానికి ఓఎస్డీగా నియమించడంపై సిట్ లోతుగా ఆరా తీస్తోంది. ఈ పునర్నియామక ప్రక్రియ వెనకున్న ఉద్దేశమే కేసుకు కీలక మలుపు కావచ్చని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్‌కుమార్, మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి, అలాగే కేసీఆర్‌కు అప్పట్లో ఓఎస్డీగా పనిచేసిన రాజశేఖర్‌రెడ్డి నుంచి ఇప్పటికే వాంగ్మూలాలు నమోదు చేశారు. మరోవైపు ప్రభాకర్‌రావు పునర్నియామకానికి సంబంధించిన నోట్‌ఫైల్స్‌లో కీలక ఆధారాలు లభించినట్లు తెలుస్తోంది. అవసరమైతే రాజశేఖర్‌రెడ్డిని మరోసారి విచారించే అవకాశాన్ని కూడా సిట్ పరిశీలిస్తోంది. ఇదిలా ఉండగా, ఈ కేసులో రెండో నిందితుడు ప్రణీత్‌రావు, ఆరో నిందితుడు శ్రవణ్‌రావు మధ్య సమావేశానికి



హరీశ్‌రావు మధ్యవర్తిత్వం వహించినట్లు దర్యాప్తులో వెల్లడైన సమాచారం కూడా సిట్‌ను మరింత అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో హరీశ్‌రావును విచారించాల్సిన అవసరం ఉందని సిట్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాలన్నింటితో ఫోన్ ట్యాపింగ్ కేసు రాజకీయంగా మరింత వేడెక్కే సూచనలు కనిపిస్తున్నాయి.

## నల్లగొండ నుంచే నదీ జలాల అన్యాయంపై పోరు

గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచుల సన్మాన సభలో కేటీఆర్ మాట్లాడారు. సాగునీటి మంత్రికి నదీ జలాలపై కనీస అవగాహన కూడా లేదని, కేసీఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కేసుల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టులో 90 శాతం పనులు పూర్తయ్యాయని కేటీఆర్ గుర్తు చేశారు. మిగిలిన 10 శాతం పనులు కూడా పూర్తి చేయలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ఆరు గ్యారంటీలు, వందల హామీల భయంతో ప్రభుత్వం గందరగోళంలో పడిందని ఎద్దేవా చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు, దౌర్జన్యాలకు పాల్పడినా గులాబీ సైన్యం ఎదురొడ్డి పోరాడి 45 శాతం స్థానాలను గెలుచుకుందని తెలిపారు. ఓటమి భయంతోనే సహకార సంఘాలు, పరిషత్ ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పదవులతో సరిపెట్టుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రైతుబంధు రూ.15 వేలు, పెన్షన్లు రూ.4 వేలు, మహిళలకు రూ.2,500, విద్యార్థులకు స్కూటీలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు కోరితే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. కేసులు, బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడేదే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రశ్నలు ఎదురైతే లీకుల పేరుతో కేసులు పెట్టిస్తూ ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోందన్నారు. 2014లో రాష్ట్ర అప్పు రూ.80 వేల కోట్లు మాత్రమేనని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పుల వివరాలను పార్లమెంట్‌లోనే కేంద్ర మంత్రి వెల్లడించారని కేటీఆర్ చెప్పారు. అయినా సీఎం రేవంత్‌రెడ్డి రూ.8 లక్షల కోట్లు, డిప్యూటీ సీఎం రూ.7 లక్షల కోట్లు అంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో రైతుబంధుకు రూ.73 వేల కోట్లు, కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, మెడికల్ కాలేజీలు, గురుకులాలు, కేసీఆర్ కిట్లు వంటి పథకాలు అమలు చేశామని తెలిపారు. రెండేళ్లలో భారీగా అప్పులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రానికి ఏమి చేసిందో చెప్పాలని సవాల్ విసిరారు. సీఎంకు నిజాయితీ ఉంటే వెంటనే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గ్రామానికి సర్పంచ్ సీఎం స్థాయిలోనే ముఖ్యమని, ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో గులాబీ సైన్యం ఐక్యంగా పనిచేసి మరోసారి విజయాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.

# హెచ్-1బీ వీసాలపై ట్రంప్ సంచలన నిర్ణయం

**లాటరీ విధానానికి స్వస్తి..**
**జీతం, నైపుణ్యాల ఆధారంగా ఎంపిక**

**2027 ఆర్థిక సంవత్సరం నుంచి కొత్త నిబంధనల అమలు**

**భారతీయ నిపుణులపై ప్రభావం చూపే అవకాశం**

వాషింగ్టన్: అమెరికాలో ఉద్యోగాలు ఆశిస్తున్న విదేశీ నిపుణులకు కీలకమైన హెచ్-1బీ వీసా విధానంలో ట్రంప్ ప్రభుత్వం సంచలన మార్పులు ప్రకటించింది. దశాబ్దాలుగా అమల్లో ఉన్న లాటరీ పద్ధతిని రద్దు చేస్తూ, ఇకపై అధిక జీతాలు, ఉన్నత నైపుణ్యాల ఆధారంగా వీసాల కేటాయింపులు చేయనున్నట్లు వెల్లడించింది. అమెరికన్ ఉద్యోగుల వేతనాలు, ఉపాధి అవకాశాలను కాపాడడమే ఈ సంస్కరణల లక్ష్యమని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ స్పష్టం చేసింది. ప్రస్తుత లాటరీ విధానాన్ని కొన్ని కంపెనీలు దుర్వినియోగం చేస్తున్నాయని, అమెరికన్లతో పోలిస్తే తక్కువ జీతాలకు విదేశీయులను నియమించుకునేందుకు దీన్ని ఉపయోగిస్తున్నారని యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ అధికార ప్రతినిధి మాథ్యూ ట్రాగెసర్ విమర్శించారు. హెచ్-1బీ కార్యక్రమం అసలు ఉద్దేశం అధిక నైపుణ్యాలు కలిగిన నిపుణులను ఆకర్షించడమేనని, కొత్త విధానం ఆ లక్ష్యాన్ని నెరవేరుస్తుందని ఆయన పేర్కొన్నారు.

### జీతం, నైపుణ్యాలే ప్రాతిపదిక

కొత్త విధానం ప్రకారం హెచ్-1బీ దరఖాస్తులను ఇకపై యాదృచ్ఛికంగా ఎంపిక చేయరు. దరఖాస్తులను జీతం, నైపుణ్యాల స్థాయిని బట్టి ర్యాంకులుగా విభజించి, ఎక్కువ ర్యాంకు పొందినవారికి వీసాలు కేటాయిస్తారు. తక్కువ జీతాలతో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని పూర్తిగా తొలగించకపోయినా, అధిక నైపుణ్యాలు ఉన్నవారికి స్పష్టమైన ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ఏటా జారీ చేసే వీసాల సంఖ్యలో మాత్రం మార్పు లేదని, సాధారణ కోటాలో 65,000 వీసాలు, అమెరికాలో ఉన్నత విద్య పూర్తి చేసిన వారికి అదనంగా 20,000 వీసాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కొత్త నిబంధనలు ఫిబ్రవరి 27 నుంచి అమల్లోకి రానుండగా, 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన హెచ్-1బీ రిజిస్ట్రేషన్లకు వర్తింపజేయనున్నారు. వీసా వ్యవస్థను సమూలంగా సంస్కరించాలన్న ట్రంప్ ప్రభుత్వ ప్రయత్నాల్లో ఇది కీలక అడుగుగా భావిస్తున్నారు. ఇటీవల వీసా అర్హత కోసం యజమానులు అదనంగా లక్ష డాలర్లు చెల్లించాలనే నిబంధనను కూడా తీసుకురావడం గమనార్హం.

## చైనా, పాకిస్థాన్‌తో వివాదాలు..
## యుద్ధాలకు సిద్ధంగా ఉండాలని సీడీఎస్ అనిల్‌చౌహాన్ వ్యాఖ్య

స్వల్పకాలిక, దీర్ఘకాలిక యుద్ధాలకు భారత్ సంసిద్ధంగా ఉండాలని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అణు సామర్థ్యం కలిగిన చైనా, పాకిస్థాన్ నుంచి ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఐఐటీ బాంబేలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉగ్రవాదం, సరిహద్దు వివాదాలు సవాళ్లుగా ఉన్నాయని గుర్తు చేశారు. భారత్‌కు ఇద్దరు ప్రత్యర్థులు ఉన్నారని, ఆ రెండు దేశాలు అణ్వాయుధ సామర్థ్యం కలిగి ఉన్నాయని ఆయన తెలిపారు. ఆ దేశాల నుంచి వచ్చే ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనేందుకు మనం సిద్ధంగా ఉండాలని అన్నారు. గతంలో నిర్వహించిన ఆపరేషన్ల మాదిరిగానే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి స్వల్ప, దీర్ఘకాలిక ఘర్షణలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే కొనసాగుతున్న సరిహద్దు వివాదాల కారణంగా భూతల ఘర్షణల్లో పోరాడేందుకు సంసిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. అయితే వీటిని నివారించేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలని అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, హైపర్ సోనిక్స్, రోబోటిక్స్, ఎడ్జ్ కంప్యూటింగ్ యుద్ధ తీరును మారుస్తున్నాయని అన్నారు.



## సభకు దూరంగా ఉంటే ప్రతిపక్ష బాధ్యత ఎలా నిర్వర్తిస్తారు?

విమర్శలు చేయడం ప్రజాస్వామ్యానికి తగదని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలో రూ.10.53 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మూడు విద్యుత్ సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేసిన అనంతరం, సత్తుపల్లిలో సింగరేణి ఏరియా జీఎం కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో భట్టి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందువల్లే పంచాయతీ ఎన్నికల్లో 85 శాతం మంది సర్పంచ్‌లుగా కాంగ్రెస్ మద్దతుదారులే గెలిచారని ఆయన పేర్కొన్నారు. తమకు దిగజారి మాట్లాడే రాజకీయాలు అలవాటు లేవని, ప్రజా సంక్షేమం ద్వారానే బీఆర్ఎస్ నేతలకు సమాధానం చెబుతామని భట్టి వ్యాఖ్యానించారు. 'రెండేళ్లు ఫాంహౌస్‌లో ఉండి, ఇప్పుడు మీడియా ముందుకొచ్చి తోలు తీస్తాం అని మాట్లాడటం సరికాదు. తోలు వలుస్తామంటే ఇక్కడ ఎవరూ ఖాళీగా లేరు. అలాంటి మాటలు చెప్పే అధికారం ఆయనకు ఎప్పుడు ఎవరు ఇచ్చారు?' అంటూ భట్టి వ్యంగ్యంగా ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకి రావడానికే భయపడుతున్నారని, అలాంటప్పుడు ఆ హోదా అవసరమా అనే విషయాన్ని కేసీఆర్ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తుండటంతో తమ రాజకీయ భవిష్యత్తు కనుమరుగవుతుందనే భయంతోనే కేసీఆర్ ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని భట్టి ఆరోపించారు. మీడియా ముందు మాట్లాడి మళ్లీ ఫాంహౌస్‌కే వెళ్లిపోవడం ద్వారా ప్రజల పట్ల ఉన్న బాధ్యతను కేసీఆర్ విస్మరిస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి భవిష్యత్తు ప్రణాళికలపై భట్టి మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తిలో ప్రైవేట్ సంస్థలతో పోటీ పడుతూనే సింగరేణిని బహుముఖంగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కాపర్, గోల్డ్ మైనింగ్ రంగాల్లోనూ సింగరేణి అడుగుపెట్టిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బావులకు వేలం నిర్వహించినా, తెలంగాణలో ఒక్క బావి కూడా ఇతరులకు వెళ్లకుండా కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించిందని భట్టి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో సింగరేణి సీఎండీ కృష్ణభాస్కర్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, సీపీ సునీల్‌దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టు బెదిరింపులు నన్ను ఆపలేవు : హరీశ్

పేర్కొంటూ, అలాంటి బెదిరింపులకు తాను భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణభవన్‌లో మంగళవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, అరెస్టు చేస్తే మరింత ఉత్సాహంతో ప్రజల తరఫున పోరాడతానని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు సాగిన ఉద్యమంలో త్యాగాల చరిత్ర తమదని హరీశ్‌రావు గుర్తు చేశారు. గతంలో ఉద్యమ సమయంలో తనపై 300కుపైగా కేసులు పెట్టినప్పటికీ వెనక్కి తగ్గలేదని, ఇప్పటి ప్రభుత్వ కుట్రలకూ భయపడబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇరుకున పడిన ప్రతిసారీ ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా%-%ఈ రేస్ వంటి కేసుల పేరుతో లీకులు ఇచ్చి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. తాజాగా ఏర్పాటు చేసిన సిట్ కూడా ఒక పెద్ద జోక్‌లా మారిందని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి మెప్పుకోసం అక్రమ కేసులు పెడుతున్న పోలీసు అధికారుల పేర్లను తాము నమోదు చేసుకుంటున్నామని హరీశ్‌రావు హెచ్చరించారు. గతంలో ఏపీలో అధికారులకు ఎదురైన పరిణామాలే ఇక్కడ కూడా ఎదురవుతాయని ఆయన వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఇటీవల లేవనెత్తిన అంశాలపై ప్రభుత్వం పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయిందని, ముఖ్యమంత్రి సహా మంత్రులు ఒక్క అంశంపైనా సరైన సమాధానం చెప్పలేకపోయారని విమర్శించారు. తన రాజకీయ జీవితంలో తొలిసారిగా ఒక ముఖ్యమంత్రి రాత్రి 9:30 గంటలకు చిట్‌చాట్ పెట్టి వివరణ ఇచ్చుకోవడం చూశానని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. అరడజను మంది మంత్రులు వరుసగా ప్రెస్‌మీట్లు పెట్టాల్సి వచ్చిందంటే అది కేసీఆర్ రాజకీయ ప్రభావమేనని వ్యాఖ్యానించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 4,000 మందికిపైగా భారాస మద్దతుదారులు సర్పంచులుగా గెలవడం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందని ఆరోపించారు. అందుకే సహకార ఎన్నికలు నిర్వహించకుండా నామినేషన్ల ద్వారా కాంగ్రెస్ కార్యకర్తలను నియమించాలనే ప్రయత్నం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలను కనీసం 15 రోజుల పాటు నిర్వహించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సాగునీటి అంశాలపై ప్రభుత్వం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే వాస్తవాలు వెల్లడించేందుకు భారాసకూ అదే అవకాశాన్ని కల్పించాలని కోరారు. తమకు ఇతర పార్టీలకంటే తక్కువ సమయం ఇచ్చి గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేసి రూ.30 వేల కోట్ల అప్పులు తెచ్చే యోచన ప్రభుత్వం చేస్తోందని ఆరోపించిన హరీశ్‌రావు, సాగునీటి ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల రూపాయల దోపిడీ జరుగుతోందని తీవ్ర విమర్శలు చేశారు. కృష్ణా జలాల వినియోగంపై ప్రభుత్వం చెబుతున్న లెక్కలు వాస్తవాలకు దూరమని, 2023 డిసెంబరు నుంచి ఇప్పటివరకు వినియోగం కేవలం 28.49 శాతం మాత్రమేనని తెలిపారు. తెలంగాణకు 45 టీఎంసీలు చాలని కేంద్రానికి లేఖ రాయడం చారిత్రక తప్పిదమని పేర్కొంటూ, ఇది రాష్ట్ర జలహక్కులకు తీరని ద్రోహమని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.

## సుప్రీంకోర్టుకు ముగ్గురు కొత్త ఏఎస్‌జీలు

**దవీందర్ పాల్ సింగ్, అనిల్ కౌశిక్, రవీంద్ర కనకమేడలలకు బాధ్యతలు**

**మూడేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వ తరఫున కీలక న్యాయ సేవలు**

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వ తరఫున వాదనలు వినిపించేందుకు ముగ్గురు అడిషనల్ సొలిసిటర్ జనరల్‌లను (ఏఎస్‌జీలు) నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ న్యాయవాదులు దవీందర్ పాల్ సింగ్, అనిల్ కౌశిక్, రవీంద్ర కనకమేడలలను ఈ బాధ్యతలకు ఎంపిక చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. వీరు మూడేళ్లపాటు ఏఎస్‌జీలుగా కొనసాగనున్నారు. దవీందర్ పాల్ సింగ్ గతంలో పంజాబ్, హర్యాణా రాష్ట్రాలకు అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా పనిచేసిన అనుభవం కలిగి ఉన్నారు. అనిల్ కౌశిక్, కనకమేడల రవీంద్ర కుమార్ సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదులుగా పేరొందారు. అడిషనల్ సొలిసిటర్ జనరల్‌గా వీరు కేంద్ర ప్రభుత్వ తరఫున సుప్రీంకోర్టు, హైకోర్టులలో సివిల్, క్రిమినల్ కేసులను వాదించనున్నారు. రాజ్యాంగ సంబంధిత అంశాలతో పాటు ఇతర కీలక న్యాయ విషయాల్లో కేంద్రానికి సలహాలు ఇవ్వనున్నారు. అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్‌కు సహాయకులుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ న్యాయ వ్యవస్థలో కీలక పాత్ర పోషించనున్నారు.

## డిసెంబర్ 31న మద్యం దుకాణాలకు అర్ధరాత్రి 12 గంటల వరకు అనుమతి

**బార్లు, క్లబ్బులు, ఈవెంట్‌లకు అర్ధరాత్రి ఒంటి గంట వరకు అనుమతి**

**జీవో విడుదల చేసిన తెలంగాణ ఎక్సైజ్ శాఖ**

డిసెంబర్ 31 కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం దుకాణాలు, బార్లు, క్లబ్బులకు అర్ధరాత్రి వరకు అనుమతులు ఇచ్చింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. డిసెంబర్ 31న మద్యం దుకాణాలు అర్ధరాత్రి 12 గంటల వరకు, బార్లు, క్లబ్బులు, ఈవెంట్ లకు అర్ధరాత్రి 1 గంట వరకు నిర్వహించేందుకు అనుమతి లభించింది. డిసెంబర్ 31న ప్రజలు, ముఖ్యంగా యువత అర్ధరాత్రి వరకు మేల్కొని ఉండి, జనవరి 1 రాగానే ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటారు. ఈ సందర్భంగా మద్యం ఎలా పొంగి ప్రవహిస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అన్ని రోజులు ఒకెత్తు, ఆ ఒక్క రోజు ఒకెత్తు అన్నట్టుగా మద్యం అమ్మకాలు సాగుతాయి.

# ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన



హైదరాబాద్, డిసెంబర్ 23 (వాయిస్ టుడే): హైదరాబాద్ రాయల్ లయన్స్ క్లబ్, కేఐఎంఎస్ మరియు సన్‌షైన్ హాస్పిటల్స్, తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ (హైదరాబాద్ బ్రాంచ్), మరియు సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ (ఎస్ఎస్‌కె సమాజ్) సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్, పురానాపూల్, ధూల్‌పేట్, రహీంపురా లోని ఎస్ఎస్‌కె సమాజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉచిత మేగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ శిబిరం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు జరిగింది. 350 మందికి పైగా రోగులు ఉచిత వైద్య సేవలను పొందారు. డాక్టర్ ధ్రువ, డాక్టర్ ఉదయ్ చవాన్, డాక్టర్ కొండ శ్రీనివాస్ రావు, డాక్టర్ సీతారాం మహాపాత్ర, డాక్టర్ తార, డాక్టర్ ప్రణయ్, మరియు డాక్టర్ సి. సాయి ప్రసన్నతో సహా ప్రముఖ వైద్యుల బృందం, అంకితభావం గల పారామెడికల్ సిబ్బందితో కలిసి సమగ్ర ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు. ఉచిత వైద్య సేవల్లో సాధారణ ఆరోగ్య పరీక్షలు, కార్డియాలజీ కన్సల్టేషన్లు, కంటి పరీక్షలు, జీఆర్‌బిఎస్ షుగర్ పరీక్షలు, రక్తపోటు పరీక్షలు, ఈసిజి, 2డి ఎకో, బిఎమ్‌డి పరీక్షలు, దంత పరీక్షలు, మరియు చర్మ మరియు సౌందర్య పరీక్షలు ఉన్నాయి. వైద్యులు పరీక్ష నివేదికలను సమీక్షించి, వైద్య సలహాలు ఇచ్చి, రోగులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించబడింది, దీనిలో 16 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ లోధ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. మంగళ్‌హాట్ కార్పొరేటర్ శ్రీమతి శశికళ కృష్ణ, మాజీ కార్పొరేటర్ శ్రీమతి పరమేశ్వరి సింగ్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ సుదర్శన్ రెడ్డి, మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ మహేష్ కుమార్ గౌడ్, ఎస్ఎస్‌కె సమాజ్ కు చెందిన నాగరి లక్ష్మీనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే సందర్భంగా, ఎస్ఎస్‌కె సమాజ్ భవన్, సిఐబి క్వార్టర్స్, రహీంపురా, పురానాపూల్‌లో ఎస్ఎస్‌కె సమాజ్ మెడికల్ కేర్ సెంటర్ మరియు ఫిజియోథెరపీ సేవా కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఎస్ఎస్‌కే సమాజ్ నవయువక్ సంఘ్ కార్యాలయ ప్రారంభోత్సవం కార్యవర్గ సభ్యులు మరియు చురుకైన యువ సభ్యుల సమక్షంలో జరిగింది. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 బి మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్‌లో 25 సంవత్సరాల అంకితభావంతో కూడిన సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా లయన్ నాగరి లక్ష్మీనారాయణ మరియు లయన్ నాగరి కల్పనలను సన్మానించడానికి ఒక ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఎమ్మెల్యే రాజా సింగ్ లోధ్, లయన్ వైలా శ్రీనివాస్ రావు (జోన్ చైర్‌పర్సన్), లయన్ అకుల రవీందర్ రావు (అధ్యక్షుడు), మరియు లయన్ ప్రమోద్ గోపిశెట్టి (ఉపాధ్యక్షుడు) వారిని సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్‌కే సమాజ్, లోధా సమాజ్, రాజ్‌పుత్ సమాజ్, మున్నూరుకాపు సమాజ్ సీనియర్ సభ్యులు, వైద్య సంఘ సభ్యులు మరియు స్థానిక సమాజ పెద్దలు, మహిళలు, యువత మరియు పిల్లలతో పాటు హాజరయ్యారు, ఇది బలమైన సమాజ భాగస్వామ్యం మరియు మద్దతును ప్రతిబింబించింది.



**కల్వకుంట్ల కవితక్క యాదాద్రి భువనగిరి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా శాలువా తో సత్కారించి గజ మాలతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ తోటకూర వెంకటేష్ యాదవ్ మేకల భాను,ఉడుత అమరేందర్, మేకల లింగస్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.**

**– యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి):**

## పైప్ లైన్ పనులు వేగవంతంగా చేయండి: కార్పొరేటర్ దేదీప్య



జూబ్లీహిల్స్ 23 డిసెంబర్ (వాయిస్ టుడే) : వెంగళరావు నగర్ డివిజన్లో తాగు నీటి సమస్యకు బాధ పడుతున్న వెంగల్ రావు నగర్ ప్రజలకు మంచి నీటి పైప్ లైన్ పనులను వేగవంతంగా చేయాలనీ విన్నతి పత్రం జిఎం ప్రభాకర్ రావు ను అందజేసిన వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు భువనగిరి ఎల్లమ్మ గుడి వద్ద ఘన స్వాగతం

**– ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ తోటకూర వెంకటేష్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి ) :– తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గొర్రెల,మాజీ మేకల,పెంపక అభివృద్ధి చైర్మన్ దుదిమెట్ల బాలరాజు యాదవ్, యాదాద్రి భువనగిరి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు శాలువా తో సత్కారించి గజ మాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ తోటకూర వెంకటేష్ యాదవ్,మేకల లింగస్వామి, మేకల భాను,ఉడుత అమరేందర్, అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు అయోధ్య యాదవ్,నరాల వెంకట్ స్వామి మాజీ ఎంపీపీ,మర్రి పండు, రాజేష్, ఆనంద్ యాదవ్, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# విజయవంతంగా జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగం




హైదరాబాద్,డిసెంబర్ 23 (వాయిస్ టుడే): రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కైలాసపురిలోని పత్రీజీ శక్తి స్థల్ లో విజయవంతంగా జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగంలో మూడో రోజు పండిత్ సంజయ్ సింగ్ బృందం అద్భుతంగా సంగీత నాథ ధ్యానం నిర్వహించారు. ఈ సంగీత నాద ధ్యానంలో పెద్ద ఎత్తున పిరమిడ్ మాస్టర్లు, ధ్యానులు పాల్గొని మూడు గంటల పాటు ఎంతో శ్రద్ధగా ధ్యానం చేసి ఆనందంతో నృత్యం చేసారు. ఈ కార్యక్రమంలో సినీ ఫైటర్స్ రామ్ లక్ష్మణ్ లు కూడా పాల్గొని ధ్యానులతో కలిసి డ్యాన్స్ చేసి సందడి చేసారు.

పీఎస్ఎస్ఎం ఏవీలు ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా దామరకుప్పం గ్రామంలో గల శ్రీ గోవింద పిరమిడ్ వ్యాలీ ధ్యాన బృందావనం ఏవీ ని ప్రదర్శించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు పిరమిడ్ స్థాపన, పిరమిడ్ లో చేసిన కార్యక్రమాలు, భవిష్యత్తులో తాము చేయబోయే ధ్యాన ప్రచారం గురించి తెలియజేసారు. అనంతరం పిరమిడ్ ఆఫ్ ఇండియా ఏవీని ప్రదర్శించగా పార్టీ కమిటీసభ్యులు పిరమిడ్ పార్టీ గురించి వివరించారు. పిరమిడ్ పార్టీ విస్తరణకు చేసిన కృషిని, పిరమిడ్ పార్టీ లక్ష్యాల గురించి తెలియజేసారు. అనంతరం అక్షయ పాత్ర అన్నదానం ట్రస్ట్ ఏవీ, అలాగే పిరమిడ్ స్పిరిచ్యువల్ సైన్స్ అకాడమీ ఏవీని ప్రదర్శించగా ట్రస్ట్ సభ్యులు తాము చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే శ్రీనవనాథ సిద్ధేశ్వర పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం ఏవీని ప్రదర్శించగా ట్రస్ట్ సభ్యులు, ఈ పిరమిడ్ ను ఎప్పుడు స్థాపించింది, ధ్యాన ప్రచారానికి తాము చేస్తున్న కార్యక్రమాలు, అలాగే భవిష్యత్తులో చేయబోయే పనుల గురించి తెలియజేసారు. బ్రహ్మర్షి పితామహా పత్రీజీ జీవిత చరిత్రపై రూపొందించిన పత్రీజీ ఫిలిమ్ ట్రైలర్ ధ్యానులను విశేషంగా అలరిస్తుంది. ఈ ట్రైలర్ లో బ్రహ్మర్షి పత్రీజీ విజువల్స్ చూసి ధ్యానులు మధురానుభూతులకు లోనవుతున్నారు. ట్రైలర్ అద్భుతంగా ఉందని ప్రశంసిస్తున్నారు. ఈ ఫిలిమ్ కు పిరమిడ్ మాస్టర్ వెంకట్ దర్శకత్వం వహించారు.

తాను పొందిన జ్ఞానాన్ని ప్రతి ఒక్కరికీ పంచాలని జీవితాంతం కృషి చేసిన గొప్ప వ్యక్తి బ్రహ్మర్షి పత్రీజీ అని కొనియాడారు. మాజీ సీబీఐ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ కార్తికేయన్. ధ్యానాన్ని అందరికీ అతి సులువైన మార్గంలో అందించారన్నారు. తన చివరి శ్వాస వరకు ధ్యాన జగత్ కోసం కృషి చేసారని ప్రశంసించారు. బ్రహ్మర్షి పత్రీజీ అందరినీ ఎంతగానో ప్రేమించేవారని, స్వయంగా వంట చేసి అందరికీ వడ్డించేవారని అలాంటి గురువును ఎనాడైనా చూసామా అని ప్రశ్నించారు. మహేశ్వర మహాపిరమిడ్ ను అద్భుతంగా తీర్చిదిద్దారని, రాబోవు రోజులో ఈ పిరమిడ్ టూరిజం స్పాట్ గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రతి పిరమిడ్ మాస్టర్ బాగా కష్టపడి మొత్తం మానవాళికి ధ్యానాన్ని అందించాలని సూచించారు. ప్యానెల్ డిస్కషన్ కార్యక్రమంలో ధ్యానం, జ్ఞానానికి సంబంధించిన పలు అంశాలపై చక్కటి చర్చ జరుగుతోంది. పత్రీజీ ధ్యాన మహాయాగంలో మూడో రోజు నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్ లో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు కిశోర్, 108 శ్రీనివాసరావు, పిరమిడ్ చారీ, సురేష్, పిరమిడ్ విజయ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాము ఎప్పుడు ధ్యాన మార్గంలోకి వచ్చింది. ఎన్ని పిరమిడ్ లను నిర్మించింది. ఎందుకు పిరమిడ్ లు మూడింతలు శక్తివంతం అనే దానిపై చక్కగా వివరించారు. పిరమిడ్ అనే పదం ఎంతో ఎనర్జీతో కూడకున్నదని తెలిపారు. పిరమిడ్ అనేది ప్రపంచంలో సెంటర్ పాయింట్ లో ఉంటుందని, మూడింతల శక్తివంతమైనవని, ఇది సైన్స్ పరంగా కూడా రుజువైందని తెలియజేసారు. పత్రీజీ ధ్యాన మహాయాగంలో బ్రహ్మర్షి పత్రీజీ కూతురు పరిణిత పత్రీ అందిస్తున్న సందేశాలు ధ్యానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. కార్యక్రమంలో మూడో రోజు పరిణిత పత్రీ అహింసా అనే అంశం గురించి చక్కగా వివరించారు. హింసించబడ్డ ఏది కూడా తినకూడదని సూచించారు. సాత్విక ఆహారమే తిసుకోవాలన్నారు. అహింసా అనేది ఆహారంలోనే కాకుండా మన అలోచనలు, మాటల్లో కూడా ఉండాలని తెలిపారు. ఎవరినీ కూడా దూషించకూడదని, విమర్శలు చేయకూడదన్నారు.మనసా, వాచా, కర్మణా అహింసా పాటించాలని స్పష్టం చేసారు. ప్రతి ఒక్కరూ అహింసా మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

## మై ఓం సాయి ఫోటోగ్రఫీకి 'కుందన్ లాల్ జైస్వాల్ సిర్మోరియా పురస్కారం'



హైదరాబాద్, డిసెంబర్ 23: కలాలీ జైస్వాల్ సభ వార్షిక సమ్మేళనం –2025 వేడుకలు బాగ్ లింగంపల్లిలోని టీఎస్ ఆర్టీసీ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మై ఓం సాయి ఫోటోగ్రఫీ సంస్థకు 'కుందన్ లాల్ జైస్వాల్ సిర్మోరియా పురస్కారం' అందించారు. ఫోటోగ్రఫీ సంస్థ శ్రేష్టతను సమాజానికి చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ప్రఖ్యాత కార్డియాలజిస్ట్ డాక్టర్ చంద్రముఖి సునేహ్రా ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ పురస్కారాలను ప్రధానం చేశారు. మై ఓం సాయి ఫోటోగ్రఫీ సంస్థ తరపున శ్రీమతి రాయ్ దుర్గేష్ నందిని జైస్వాల్, కుమారి రాయ్ రిద్ధి జైస్వాల్ అవార్డును స్వీకరించారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

హైదరాబాద్, డిసెంబర్ 23: హైదరాబాద్ కావాడిగూడ ఇంగ్లీష్ యూనియన్ హై స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నా యి. ప్రిన్సిపాల్ స్వర్ణలత మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగ ఐక్యతకు, శాంతికి చిహ్నం అని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్.%జూ%. గోవర్ధన్ రెడ్డి, హెప్సిభా జసింతా, అనిత క్రిస్టెన్, సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు.



## మహేష్ స్వామి నివాసంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ

నాచారం (వాయిస్ టుడే):నార్త్ లాలాగూడ లోని మహేష్ స్వామి నివాసంలో అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. రమేష్ గుప్త గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పకు అభిషేకం, అయ్యప్ప పడిపూజలో వారి బృందం పాల్గొని స్వామి కీర్తనలు పాడుతూ భజనలు చేస్తూ తన్మయత్వం పొందారు. పూజలో మహేష్ స్వామి కుటుంబ సభ్యులు మమత, రుత్విక్ యశ్వంత్, రమేష్ గుప్తా గురుస్వామి బృందం స్వాములు ఎల్.ఎల్.బి శ్రీను, రైల్వే శ్రీనివాస్, సాయి, స్వరాజ్, చరణ్ గౌడ్, బాబా అశోక్,శ్రీను మామ, సింగం రవి, బుల్లెట్ భాస్కర్, మల్లికార్జున్, వీరప్ప, మదన్ చారి, మహేష్, గోపి, తరుణ్, లలిత్ తో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## డాక్టర్ కె. శ్రీనివాస్‌కు జాతీయ పరిశోధక అవార్డు

సికింద్రాబాద్ (వాయిస్ టుడే): సోషియాలజీ విభాగం నుండి రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ శ్రీనివాస్ కథేరసాల ప్రతిష్టాత్మక జాతీయ పరిశోధకుడు అవార్డుతో సత్కరించబడ్డారు. ఈ అవార్డును భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ట్రీనేత్ర ఫౌండేషన్ సహకారంతో ప్రదానం చేసింది. "విక్షిత్ భారత్ 2047" మరియు "అటల్స్ విజన్: ఇన్క్లూజివ్ అండ్ సస్టైనబుల్ డెవలప్మెంట్" పై ఆయన రాసిన అత్యుత్తమ పరిశోధనా పత్రం మరియు ప్రచురణకు గుర్తింపుగా ఈ అవార్డు ఇవ్వబడింది. ఆయన పరిశోధన భారతదేశ దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలను మరియు మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి దార్శనికతను హైలైట్ చేస్తుంది.ఈ అవార్డును అందజేశారు.




# విద్యుత్ కార్మికుల హక్కుల కోసం పోరాడతాం

### సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు కే. ఈశ్వర్ రావు...

### టిఎస్యుఈఈయు 1829 యూనియన్ ప్యారడైజ్ డివిజన్ నూతన కమిటీ ఏర్పాటు...

సికింద్రాబాద్, డిసెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్లను పర్మినెంట్ చేసి, ఇంక్రిమెంట్ లను ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1829 అధ్యక్షుడు కే ఈశ్వరరావు డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ సర్కిల్ లోని ప్యారడైజ్ డివిజన్ నూతన కమిటీ ఏర్పాటు సందర్భంగా ఆయన సీతాఫల్మండి, పద్మారావు నగర్ కార్యాలయం వద్ద జెండాలను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ శాఖలు నిర్వీర్యం చేసేందుకు కుట్ట పన్నుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన 2014లో కోటి 20 లక్షలు కనెక్షన్లు ఉండగా 60 వేల మంది ఉద్యోగులు ఉండేవారని, 2025 లో కోటి 95 లక్షలు కనెక్షన్లు ఉండగా ఉద్యోగుల సంఖ్య మాత్రం కేవలం 51 వేలు మాత్రమే ఉన్నదని అన్నారు. దీంతో పని భారం పెరిగి క్షేత్రస్థాయి కార్మికులు మానసిక ఒత్తిడితో పాటు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రైవేటు అను విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదాని, అంబానీలకు అప్పగించేందుకు చేస్తున్న కొట్టలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడో డిస్కం ఏర్పాటు చేసి సంస్థలు నిర్వేదం చేసే కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే 20,000 మంది ఆర్టిజన్లను కన్వర్షన్ చేశాక, బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆర్టిజన్లను రెగ్యులర్ చేయడం, అందరికీ జిపిఎఫ్ అమలు చేయడం, సంస్థను కాపాడుకోవడం, ప్రైవేటీకరణను వ్యతిరేకించడానికి తమ సిఐటియు పోరాటం చేస్తుందని, ఎన్ని త్యాగాలకైనా సిద్ధమేనని ఆయన అన్నారు. ఈ సభలో రాష్ట్ర నాయకులు వి.గోవర్ధన్, వై.విక్రం రెడ్డి, బసవరాజు, ఈ.మురళి ప్రసాదరాజు, కిరణ్ కుమార్, జే.కుమార్ ఎం.దశరథ్, ఎ . మధుసూదన్, సికింద్రాబాద్ సర్కిల్ సంయుక్త కార్యదర్శి ఎం. ఏ. ఆసిఫ్, ప్యారడైజ్ డివిజన్ నూతన కమిటీ అధ్యక్షుడు ఎస్.రాజు వర్కింగ్ అధ్యక్షుడు బి.రమేష్ కార్యదర్శి వి.నర్సింగ్ రావు, ఆర్.సురేష్, ఉపాధ్యక్షులు బి. రాజేంద్రప్రసాద్, రాము నాయక్ తో పాటు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

### సెట్ బ్యాక్ లేని నిర్మాణాన్ని కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు

సికింద్రాబాద్,డిసెంబర్23 (వాయిస్ టుడే ప్రతినిధి): నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణదారులు అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం తార్నాక లో జిహెచ్ఎంసి నుంచి తీసుకున్న నిబంధనలను అతిక్రమించి సెట్ బ్యాంక్ లేకుండా ఓ నిర్మాణదారుడు నిర్మాణం చేపట్టాడనీ ఫిర్యాదు అందుకున్న సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు, సెట్ బ్యాక్ లేని అక్రమ నిర్మాణాన్ని సర్కిల్ జోనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు కూల్చి వేశారు. నిబంధనలు అతిక్రమించి నిర్మాణదారులు ఎవరు నిర్మాణాలు చేపట్టకూడదని అలా కాదని నిర్మాణ అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిస్తే వెంటనే సికింద్రాబాద్ లోని జిహెచ్ఎంసి కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచిం చారు.




# లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకున్న మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్న మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,మహిళ సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి.. పూర్ణకుంభం స్వాగతం పలికిన ఆలయ అర్చకులు. వేదాశీర్వచనం చేసిన వేద పండితులు. ఆశీర్వచనము అనంతరము స్వామి వారి చిత్ర పటం లడ్డు ప్రసాదం అందజేసిన ఆలయ కార్యనిర్వాహణాధికారి ఈవో వెంకట్రావు

# నేటి సాంకేతిక యుగంలో పుస్తక వాడకం తగ్గింది

### లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ్...




సికింద్రాబాద్, డిసెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): నేటి సాంకేతిక యుగంలో మిషన్ల వాడకం పెరిగి పుస్తక వాడకం తగ్గింది అని లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ఐ ఏ ఎస్ డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ తెలిపారు. గురువారం ఎన్టీఆర్ స్టేడియం లో జరుగుతున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్ కార్యక్రమంలో డాక్టర్ సురేంద్ర బాబు రచించిన పరీక్షల్లో విజయానికి 18 సూత్రాలు అనే పుస్తకాన్ని జయ ప్రకాష్ నారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డా. గుండ్లూరు సురేంద్ర బాబు వైద్యపరమైన కౌన్సిలింగ్ తో పాటు విద్యార్థుల అభ్యున్నతి కొరకు అనేక పాఠశాలలు మరియు కళాశాలల్లో కెరీర్ గైడెన్స్ నిర్వహిస్తూ సమాజంలో తనదైన ముద్రను వేశారు. దీనిలో భాగంగానే విద్యార్థుల లక్ష్యసాధనకు అవసరమైన మార్గదర్శకాలను " పరీక్షల్లో విజయానికి 18 సూత్రాలు" పేరుతో పుస్తకాన్ని రచించారు అని తెలిపారు. నేటి సాంకేతిక యుగంలో మిషన్ల వాడకం పెరిగి పుస్తక వాడకం తగ్గిందని తమ విజయానికి కారణమైన పుస్తక పఠనాన్ని గుర్తు చేసుకుంటూ " పరీక్షల్లో విజయానికి 18 సూత్రాలు" పుస్తకం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. డాక్టర్ సురేంద్రబాబు గురించి ప్రస్తావిస్తూ నేటి సమాజానికి ఇలాంటి సేవా దృక్పథం కలిగిన వైద్యులు ఉండడం ఎంతో సంతోషదాయకమని కొనియాడారు. డాక్టర్ సురేంద్ర బాబు మాట్లాడుతూ. తాను కటిక పేదరికం నుండి నేడు ఈ ఉన్నత స్థాయికి చేరుకోవడానికి గల కారణం తనకు పుస్తక పఠనం పై గల మక్కువేనని పేర్కొన్నారు. తను రచించిన ఈ "పరీక్షల్లో విజయానికి 18 సూత్రాలు" పుస్తకం ప్రతిభావంతులైన విద్యార్థులకే కాక ఆత్మవిశ్వాస లోపంతో సతమతమవుతున్న ప్రతి విద్యార్థికీ ఒక టార్చ్ బేరర్ లా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయాల జాయింట్ సెక్రెటరీ %ు% అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ , సామాజిక సమరసతా వేదిక కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ, ప్రముఖ సినీ రచయిత డాక్టర్ పెద్దింటి అశోక్ కుమార్ , బెంగళూరుకు చెందిన ప్రముఖ పేరెంటింగ్ కోచ్ విజయలక్ష్మి , జయవారాహి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# రిపోర్టర్‌ని దూషించిన డిప్యూటీ కమిషనర్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

### వివరణ కోరితే బెదిరింపులకు పాల్పడ్డ ముషీరాబాద్ డిసి రామాంజనేయులు రెడ్డి

సికింద్రాబాద్, డిసెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): అవినీతి అక్రమాలపై వివరణ కోరినందుకు ఓ జర్నలిస్టును ముషీరాబాద్ డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడంతో పాటు బెదిరింపులకు పాల్పడుతూ దుర్భాషలాడిన విషయం పై గ్రేటర్ హైదరాబాద్ రిపోర్టర్లు చిలకలగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజం వృత్తి రీత్యా అధికారులకు ఎవరైనా ఫిర్యాదు చేసిన లేక ఏదైనా సమస్య కాని అవినీతి అక్రమాలు కానీ అధికారుల దృష్టికి మేము తీసుకువెళ్లినప్పుడు తిరిగి వాళ్ళని దానికోసం వివరణ అడగడం సహజమని అలా అడిగినందుకు జిహెచ్ఎంసి లో ఉన్నత అధికారి అయ్యుండి తన స్థాయిని మరిచి ఓ డిప్యూటీ కమిషనర్, రిపోర్టర్ను ఇష్టా రాజ్యాంగ దూషించటంతో పాటు బెదిరింపులకు పాల్పడినందుకు యావత్ జర్నలిస్టు లోకం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే ఒక అధికారిని ఓ రిపోర్టర్ తిట్టి ఉంటే ఇప్పటి వరకే కేసు నమోదు చేసి రిపోర్టర్ని అరెస్టు చేయించేవారు. అలాంటిది రిపోర్టర్లను తిట్టిన మున్సిపల్ ఉన్నత అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.

# ట్రాన్స్ జెండర్‌లు స్వయం ఉపాధి వైపు దృష్టి పెట్టాలి

### నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్...




సికింద్రాబాద్,డిసెంబర్23 (వాయిస్ టుడే ప్రతినిధి): ట్రాన్స్‌జెండర్ల నిజమైన సమస్యలను సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టి కి తీసుకెళ్లి ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, పునరావాసానికి కృషి చేస్తామని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ హామీ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం నార్త్‌జోన్ పరిధిలో నివసిస్తున్న ట్రాన్స్ జెండర్లతో నార్త్ జోన్ డీసీపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు కొత్త వృత్తులు, స్వయం ఉపాధి మార్గాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్ సమాజంతో నిరంతర సంభాషణ కొనసాగిస్తూ, గౌరవప్రదమైన జీవనోపాధి మార్గాలు, ప్రజా శాంతిభద్రతలు, హక్కుల పరి రక్షణకు కృషి చేస్తామని తెలిపారు. వివాహాలు, గృహప్రవేశాలు తదితర శు భకార్యాల్లో ఆశీర్వాదాల పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారన్న ప్రజల ఫిర్యాదుల వస్తున్నాయని, భయపెట్టే చర్యలు లేదా బెదిరింపులకు పాల్పడవద్దని హెచ్చరించారు. అటువంటి చర్యలు కొనసాగితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్ లను సమాజంలో చేర్చుకునే ధోరణి లేకపోవడం, సామాజిక అంగీకారం కొరవడడం, జీవనోపాధి అవకాశాలు పరిమితంగా ఉండడం వంటి సమస్యలను పలువురు ట్రాన్స్ జెండర్లు డీసీపీ దృష్టికి తీసుకువచ్చారు. గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల స్థానికులు%–%బయటి వారిని గుర్తించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇంకా ట్రాన్స్‌జెండర్ సర్టిఫికెట్లు అందలేదని కొందరు తెలిపారు. ఈ సమావేశానికి సుమారు 25 మంది ట్రాన్స్‌జెం డర్లు హాజరయ్యారు.



# యాదగిరిగుట్టలో సీనియర్ ఫ్రోటోగ్రాఫర్ మృతి

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: సీనియర్ ఫోటోగ్రాఫర్ కందోజు. నరసింహ చారి అనారోగ్యంతో మంగళవారం మధ్యాహ్నం మృతి చెందారు. 1990 సంవత్సరం నుండి ఫోటోగ్రాఫ్ కి వృత్తి కొనసాగారు. యాదాద్రి భువనగిరి ఫోటో, వీడియో సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్ జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని గణేష్ ప్రధాన కార్యదర్శి. చిల్ల. హరి రెడ్డి. కోశాధికారి దశరథ జిల్లా PRO బేతి. రవికుమార్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రే శ్యామ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు....



# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి హుండీ ఆదాయం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట మొత్తం నగదు (రెండు కోట్ల పది లక్షల నాలుగు వేల తొమ్మిది వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) మిశ్రమ బంగారం 000ఎ075-000 గ్రాములు (75 గ్రాములు మాత్రమే) మిశ్రమా వెండి (5 కిలోల 600 గ్రాములు మాత్రమే) విదేశీ కరెన్సీ వేరాళం అమెరికా-844 డాలర్లు ఇంగ్లాండ్ 45 పౌండ్స్ కెనడా 50 డాలర్స్ దిర మ్స్265 నేపాల్ 30 ఆస్ట్రేలియా 5 థాయ్ బాట్ 450 యూరోప్160 సింగపూర్ 79 రియల్ 16 బైసా 300 ఒమన్ 1 కార్య నిర్వహణ అధికారి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం వారు ఈవో వెంకట్రావు డీఈవోభాస్కరరావు టెంపుల్ సిబ్బంది. హోంగార్డ్లసిబ్బంది. ఔట్సోర్సింగ్ సిబ్బంది. తదితరులు ఉండి లెక్కింపులో భజన భక్తులు పాల్గొన్నారు

# సర్పంచ్లను సన్మానించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట (వాయిస్ టుడే): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఆలేరు నియోజకవర్గంలో గెలిచిన సర్పంచ్ లకు, ఉపసర్పంచ్ లకు సన్మాన సభ ఏర్పాటు చేసి మెమోటో,లక్ష్మీ నరసింహ స్వామి వారి కండువా లడ్డు ప్రసాదం అందజేశారు. సర్పంచులు, ఉపసర్పంచులకు ఆత్మీయ సన్మాన సభను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు తెలంగాణ రాష్ట్ర, ఎస్సి ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిలుగా హాజరైయ్యారు..ముందుగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఆ తర్వాత మంత్రి అడ్లూటి,ఎంపీ చామల చేతుల మీదుగా సర్పంచులకు ఘన సన్మానం చేశారు.




యాదగిరిగుట్ట పట్టణంలోని గోశాల వద్ద నుండి సుమారు 2000 మందితో భారీ ర్యాలీ నిర్వహించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సన్మాన సభలో పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో ఎన్నికైన సర్పంచ్లందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, గ్రామ స్థాయి పాలన బలపడితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందేలా సర్పంచ్లు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ, పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని మరింత బలపర్చాలని మంత్రి గారు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం పట్ల ఎప్పుడూ నిబద్ధతతో పనిచేస్తుందని, ప్రజల అవసరాలను తెలుసుకొని వాటికి పరిష్కారాలు చూపడమే పార్టీ విధానమని తెలిపారు.

# ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం

**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

**ఫ్రీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు**

**జిల్లాలోని చర్చిల లైటింగ్, పెయింటింగ్ లకు రూ.45 లక్షలు కేటాయింపు....**

**క్రైస్తవులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి,**



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 23: ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకమని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళ వారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ ఓ సీటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్,వరంగల్ జిల్లా కలెక్టర్, మాజీ ఎమ్మెల్సీ, నియోజక వర్గం లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పాస్టర్ లతో కలిసి క్రిస్మస్ వేడుకల కేక్ కట్ చేయడం తో పాటు, వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలోని పాస్టర్ లందరికీ మంత్రి తన సొంత ఖర్చుతో దుస్తులను పంపిణీ చేసి అనంతరం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలు ప్రేమ దయ కరుణలకు చిహ్నంగా నిలుస్తాయని క్రిస్మస్ వేడుకలు కులము మతము ఎటువంటి సంబంధం లేదని మత సామరస్యాన్ని చాటుతూ ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. పొరుగువారిని ప్రేమించి వారి తప్పులను క్షమించాలని క్రీస్తు బోధించారని అన్నారు. ప్రేమ సహనం, శాంతి, క్షమ ఈ నాలుగు గుణాలే క్రీస్తు చూపిన మార్గాలని, దీనిని అనుసరించడం ద్వారా క్రీస్తు పట్ల మనం చూపే నిజమైన భక్తి అని అన్నారు. ఏసుక్రీస్తు యావత్ మానవాళిని పాపాల నుండి విముక్తి చేయడానికి శిలువ ఎత్తారని, రక్తాన్ని చిందించి మనుషుల పాపాలను దోషాలను ప్రక్షాళన చేశారని, శాంతి క్షమల సందేశాన్ని తన త్యాగంతో యేసు చాటి చెప్పారని అన్నారు. తన మహిమను ప్రకటించి లోకంలోని పాపాన్ని తొలగించడం కోసం మనుషులకు బదులుగా శిక్షను అనుభవించానని అన్నారు. దేవుడు తాను సృష్టించిన సకల జీవరాశుల్లో వివేకాన్ని జ్ఞానాన్ని ఒక మానవునికి మాత్రమే ఇవ్వడం జరిగిందని అన్నారు. దేవుని ఆదేశాల ప్రకారం శాంతి, సామరస్యాలతో సహోదర భావంతో జీవించాలని అన్నారు. మానవులకు మంచి మార్గాన్ని చూపించడానికి యేసు క్రీస్తును దేవుడు భూమి మీదకు పంపించాడని ప్రవర్తనతో ప్రబోధనలతో మానవాళికి ఏసుప్రభు దిశా నిర్దేశం చేశారని అన్నారు. క్రిస్టియన్ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, దేశంలో సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతం లో కన్నా ఇప్పుడు ప్రత్యేకం గా క్రిస్మస్ సందర్భంగా జిల్లాలోని చర్చ్ ల పెయింటింగ్స్, లైటింగ్ కొరకు చర్చ్ కు రూ.30 వేల చొప్పున రూ 45 లక్షలు కేటాయించడం పట్ల ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు . ఈ సందర్భంగా పాస్టర్లు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కొండ సురేఖతోపాటు మేయర్ జిల్లా కలెక్టర్, మాజీ శాసన మండలి సభ్యులు పాల్గొని ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు. తెలియజేశారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ పర్వదినం సందర్భం గా ఇదే వేదికలో వేడుక లు నిర్వహించుకోవడం సంతోషం గా ఉంటుందని స్వంత ఖర్చులతో కొండా దంపతులు క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తారని, ప్రపంచ వ్యాప్తం గా ఏసుక్రీస్తు జన్మదినం సందర్భం గా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ పండగ అని అన్నారు. వరంగల్ నగరం లో చర్చిల కలరింగ్ కు ముఖ్యమంత్రి నిధులు కేటాయించడం హర్షణీయం అని అన్నారు. మంత్రి ఆదేశం మేరకు నగర పరిధి లో చర్చి లు ఉన్న ప్రాంతాల్లో కార్పొరేషన్ తరపున శానిటేషన్ ,లైటింగ్ ఏర్పాటు అనవాయితీ గా వస్తుందని ,ఈ సారి కూడా రూ.10 లక్షలు వెచ్చించడం జరిగిందని మేయర్ అన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు అనగానే కరుణ,దయ అనే రెండు పదాలు ఎప్పుడూ గుర్తుకు వస్తాయని, మనలో సోదరభావాన్ని ప్రదర్శించినపుడే యేసుక్రీస్తు వలే దగ్గరకు వచ్చి ఆత్మీయత వ్యక్తం అవుతుందని, సోదరభావం ద్వారానే మానవతావాదం ఏర్పడుతుందని అన్నారు. మనతో పాటు నలుగురికి సహాయం చేద్దామనే ఆలోచన గొప్ప విషయం అని,మంత్రి మాజీ ఎమ్మెల్సీ లు సుమారు 250 మంది పాస్టర్లకు సూట్లను అందజేయడం గొప్ప విషయం అని, సొసైటీలో తీసుకోవడం కాకుండా ఇవ్వడం చూస్తున్నామని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినంను పురస్కరించుకొని 250 మంది చర్చ్ ఫాదర్స్ లకు సూట్ లను అందిస్తామని, అందరూ వివాదాలకు తావులేకుండా ఐక్యం గా ఉండాలని, చిన్న చిన్న సమస్యలు వస్తే పరిష్కరిస్తున్నామని, భవిష్యత్ లో అందరికీ అండగా ఉంటామని, క్రీస్తుకు భక్తులకు మధ్య వారధిగా ఫాదర్ లు ఉంటారని వారి ఆశీస్సు లు అందరి పైన ఉండాలని అన్నారు. పాస్టర్ ల కోరిన మేరకు స్మశాన వాటికకు రెండు వాహనాలతో పాటు ఫ్రీజర్,మైక్ ను అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రిస్మస్ వేడుకల సందర్భంగా విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జీడబ్ల్యు ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, ఆదనపు కలెక్టర్. సంధ్యారాణి, ఆర్డీఓ సుమ, కార్పొరేటర్లు భోగి సువర్ణ, కావేటి కవిత, చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ, మరుపల్ల రవి, బాల్నే సురేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, ఫురా?న్, ఫాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరిమణులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలి

తొర్రూరు, డిసెంబర్ 23 వాయిస్ టుడే : ఎన్నికల విధులు, కుల గణనలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు టిపిటిఎఫ్, ఎస్టియు,పి ఆర్ టియు సంఘాల నాయకులు మంగళవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

పలు అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి జనవరి నెలలో సమన్వయ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఏకగ్రీవం అయినా చోట్ల మరియు రిజర్వ్ సిబ్బందికి రెమ్యూనరేషన్ చెల్లించేందుకు ఎంపీడీవోలను ఆదేశిస్తామని తెలిపారు. పదవ తరగతి ప్రత్యేక తరగతుల సమయంలో విద్యార్థులకు స్నాక్స్, దాతల సహకారంతో స్టడీ మెటీరియల్ అందించాలని కోరారు. అలాగే పదో తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, సబ్జెక్ట్ ఉపాధ్యాయులతో సమన్వయ సమావేశం నిర్వహించాలని సూచించారు.కుల గణన విధుల్లో పాల్గొనే సిబ్బందికి రెమ్యూనరేషన్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో అవకతవకలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు.ఎన్నికల సిబ్బందికి తిరుగు ప్రయాణానికి రవాణా సౌకర్యం కల్పించాలన్న అంశంపై కూడా చర్చించారు.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ అధ్యక్షులు బలాష్టి రమేష్, పీఆర్‌టీయూ గీత, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి యాకూబ్, ఎస్సీ%-%ఎస్టీ సంఘం నాయకులు ప్రభాకర్, డీటీఎఫ్ నాయకులు దేవేందర్ రాజు, ఎస్టీయూ నాయకులు ప్రసాద్, తపస్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి బాపులే విద్యాలయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 23: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మహాత్మా జ్యోతిబాపులే విద్యాలయం లో ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవా లని వివరించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో 6వ తరగతి విద్యార్థుల కు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండాలని సూచించారు.



## ఆకతాయిల ఆగడాలను అరికట్టాలి

**భారతీయ హిందూ పరిషత్ అధ్యక్షులు శివరామకృష్ణ**

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 23 : వరంగల్ రైల్వే స్టేషన్ బస్ స్టేషన్ పరిసర ప్రాంతంలో బీహార్ యువకులు చేస్తున్న చేస్తున్న దొంగతనాలు అలాగే బస్ స్టాండ్ ప్రాంతం లో కొందరు ఆకతాయిలు ప్రయాణికుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న తీరును స్థానిక ఇంతేజర్ గంజ్ పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ సీఐ షుకూర్ ను భారతీయ హిందూ పరిషత్ తరపున కలసి అయన కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందనీ భారతీయ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కోలా శివ రామ కృష్ణ తెలిపారు. విషయం పై సిఐ షుకూర్ స్పందించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు అయన తెలిపారు.



## యేసు క్రీస్తు జీవన విధానం ఆదర్శం..

**సర్వమతాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చిన కేసీఆర్**

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

కాజీపేట, వాయిస్ టుడే: క్రీస్తు జీవన విధానం సర్వజనాలకు ఆదర్శమని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాజీపేట బాపూజీనగర్ లోని సిద్ధు టెంట్ హౌజ్ లో వద్ద గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ క్రిస్మస్ కేక్ ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వమతాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చిన గొప్ప నాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. తెలంగాణలోని అన్ని పండుగలను ప్రభుత్వ పరంగా అధికారికంగా నిర్వహించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. బైబిల్ ని చదివి దాని సారాన్ని నిజ జీవితంలో పాటించాలని వినయ్ భాస్కర్ సూచించారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు,బీఆర్ఎస్ నాయకులు నార్లగిరి రమేష్,సుంచు కృష్ణ,కాటపురం రాజు,ఎండి అఫ్జల్,సోని,గబ్బేట కరుణ్,డివిజన్ అధ్యక్షులు దువ్వ కనుకరాజ్,బెదరకోట రంజిత్,తేలు సారంగపాణి,బరిగెల వినయ్,ఎం.డి మహమూద్,సుంచు అశోక్,హుస్సేన్,దువ్వ నరేష్,బొల్లె కుమార్,కాళేశ్వరం శ్రీకాంత్,రామగిరి రాంచందర్, తండమళ్ళ వేణు,మతిన్,మంద రాజ్ కుమార్,శ్రీకాంత్,బిల్డర్ రాజ్ కుమార్,బండి విజయ్,మంద శ్రీనివాస్,సయ్యద్ యాకుబ్,రాబర్ట్,నాయిని విజయ,బంగారు సవిత,కొండేటి మంజుల,బంగారి రజిని,నవత,ఎనగందుల సురేష్,కొండేటి వివేక్,గబ్బేట సియోన్,మైదం ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో భాగంగా తెలంగాణ భవన్ లో తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన గోషామహల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆర్ వి మహేందర్.

– హైదరాబాద్ (వాయిస్ టుడే)

## ఆహుతులను ఆకట్టుకున్న షాన్వీశ్రీ నాట్య ప్రదర్శన అద్భుతం



కూకట్ పల్లి, డిసెంబర్ 23(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం సాయంత్రం శ్రావణ్ మట్ట కుమార్తె షాన్విక శ్రీ అత్యంత అద్భుతమైన నాట్య ప్రదర్శన నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఆలయంలో ఆమె నాట్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. అత్యంత అద్భుతంగా ఆమె ప్రదర్శించిన నాట్యానికి హాజరైన వారందరూ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అదేవిధంగా షాన్విశ్రీ చిన్నతనం నుంచే కూచిపూడి నాట్యాన్ని అభ్యసిస్తూ ప్రదర్శనలు ఇస్తున్న షాన్విక శ్రీ ప్రతిభను గమనించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, హృదయపూర్వకంగా ఆశీర్వాదాలు తెలిపారు.

## ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో సర్పంచ్ మోహన్‌కు సన్మానం



బోయినపల్లి డిసెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): బోయినపల్లి సర్పంచ్ గా సోమవారం ప్రమాణస్వీకారం చేసిన నల్లమోహన్ తో పాటు ఉప సర్పంచ్ మెరుపుల చందన వార్డు సభ్యులను మంగళవారం ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా పలువురు శాలువాల తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ ధ్యేయంగా పని చేస్తూ ప్రజల మన్ననలను పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ నాయకులు తదితరులు ఉన్నారు.



## గొర్లకు నట్టల మందు పంపిణీ చేసిన సర్పంచ్ ఏనుగుల కనకయ్య

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 23 : బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో గొర్లకు నట్టల మందు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుల కనకయ్య పాల్గొని గోర్లకు నట్టల మందు తాగించారు. గొర్లకు ప్రతి సీజన్లో నట్టల మందు వేయించాలని గొర్ల కాపరులకు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు డాక్టర్ శ్రీధర్ , నరేందర్, గొర్రెల పెంపకం దారులు గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు దయ్యాల కొమురయ్య పాల్గొన్నారు.

## శివనగర్‌లో మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహ ఏర్పాటు



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 23 : బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల విద్యా ప్రాధాత మహాత్మా జ్యోరావ్ పూలే విగ్రహాన్ని శివనగర్ లో ఏర్పాటు చేస్తున్నామని మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహ కమిటీ అధ్యక్షుడు చిర్ర రాజేష్ ఖన్నా కార్యదర్శి రేణుకుంట్ల శివ తెలిపారు. విగ్రహం ఏర్పాటు గురించి రాష్ట్ర అటవీ పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను మంగళవారం కలవగా ఆమె సానుకూలంగా స్పందించి విగ్రహ ఏర్పాటులో తనవంతుగా అవసరమైన సహాయం చేస్తానని అన్నారు. మంత్రి కొండా సురేఖ నీ కలిసిన వారిలో మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహ కమిటీ అధ్యక్షులు చిర్ర రాజేష్ ఖన్నా కార్యదర్శి రేణుకుంట్ల శివ, 35 వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీ రామ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు



## బడి ఈడు పిల్లలు కచ్చితంగా బడిలో ఉండాలి

సిరిసిల్ల, వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 23 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చంద్రం పేట శివారు ప్రాంతంలో 28 మంది బడి ఈడు పిల్లల ను గుర్తించి పిల్లలతో బడిని ప్రారంభించారు. వారికి ఇటుక బట్టి యజమాని నుండి షెడ్డు ఏర్పాటు చేసి బ్యాగులు నోటు బుక్కులు, పుస్తకాలు పలకలు సమకూర్చడం జరిగింది. హిందీ ఒరియా తెలిసిన ఉపాధ్యాయుడుని నియమిం చారు. ఈ సందర్భంగా మండల విద్యాధి కారి మాట్లాడుతూ.. బడి ఈడు పిల్లలు కచ్చితంగా బడిలో ఉండాలని పనిలో ఉండకూడదని ఒకవేళ ఎవరైనా పనిలో ఉన్నట్లయితే వారిపై తగు చర్యలు ఉంటాయని తెలిపారు. ఇటుక బట్టి యజమాని ఎండీ.అన్వర్ ను, సర్వే చేసిన రవికిరణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి.రఘుపతి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎల్.శారదా, సిఆర్పి పి.రవికిరణ్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీటీసీ,బీఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షుడు, కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినబీప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 23 : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఇస్త్రారి ప్రవీణ్,బిఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షుడు మెరుగు వెంకటేశం,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మెరుగు దేవయ్య,ప్రశాంత్ వార్డు సభ్యులు పల్లె పరమేశ్వర్,రామన్న పేట గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యులు ఎర్ర కావ్యలు సుమారు 100 మంది రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..నూతన వార్డు సభ్యుల కు శుభాకాంక్షలు తెలియజేశీ వారిని ఘనంగా సత్కరించారు.గ్రామాలతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని తెలిపారు..నూతన పాలకవర్గానికి తన వంతు సహాయ సహకారలు అందిస్తామని తెలిపారు..



## సింగరేణి డే బడ్జెట్ తీరుపై కార్మికుల నిరసన

రామకృష్ణాపూర్, డిసెంబర్ 23 (వాయిస్ టుడే): సింగరేణి డేకు యాజమాన్యం కేటాయించిన బడ్జెట్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రామకృష్ణాపూర్ సిహెచ్పి కార్మికులు మంగళవారం సింగరేణి డే కార్యక్రమాలను బహిష్కరించారు. హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ మ్యాచ్‌కు రూ.10 కోట్లు కేటాయించగా, సింగరేణి డేకు నిధులు అందకపోవడం, సిఎస్ఆర్ నిధులను ఇతర జిల్లాలకు తరలించడం అన్యాయం అని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి హరి రామకృష్ణ, కమిటీ సభ్యులు సీతారామరావు, కృష్ణస్వామి, శ్రీధర్ రావు, నరేంద్ర, కోటేశ్వరరావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## నట్టల నివారణ మందులు సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ ఆరూరి నరేష్

మాడుగుల పల్లి డిసెంబర్ 23 (వాయిస్ టుడే) ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించే నట్ట నివారణ మందులను గొర్రె కాపరు లు సద్వినియోగం చేసుకోవాలని మాడ్గులపల్లి గ్రామ సర్పంచ్ ఆరూరి నరేష్ రైతులను కోరారు . మండల పశువైద్యశాల ఆధ్వర్యంలో మంగళవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ఉచితంగా గొర్రె మేకలలో నట్టల నివారణ మందులు త్రాగించే కార్యక్రమం సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లెపల్లివెంకన్న గొర్రెల కాపరులు ఉరిబిండి శ్రవణ్ కుమార్, లెంకల సైదులు, జాల మారయ్య, లింగమ్మ, సంపంగి లింగయ్య,కునుకుంట్ల గంగరాజు, జాల నాగరాజు, ఉరిబిండి రాములు పశు వైద్యాధికారి డాక్టర్ ఆర్.వినయ్ కుమార్ గారు,సిబ్బంది శ్రీలత,జయమ్మ,రాకేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### శ్రీ సీతా రామ చంద్ర స్వామి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 23: రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ విప్ కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయం శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో మాఘ అమావాస్య జాతర సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ జనవరి 18 రోజున మాఘ అమావాస్య జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు.ప్రతీ ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే మాఘ అమావాస్య జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని విప్ సూచించారు.జాతర ను వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.జాతర ఉత్సవాలకు 50 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఆ స్థాయిలో మనం జాతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.జాతరకు వచ్చే భక్తులకు నీడ, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు.మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చల్లి వేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించేలా చలువ పందిళ్ళు వేయాలని తెలిపారు.ఆలయ ప్రాంగణంలో నూతనంగా కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధాంతం చేయాలని వంట శాలను నిర్మించాలని సూచించారు..అధికారుల ను ఆదేశించారు. అలాగె 10 వేల లీటర్ల ట్యాంక్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు.ఇప్పటికే వేములవాడ రాజన్నఆలయ అభివృద్ధి, పలు పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు..మా ప్రాంతాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని పేర్కొన్నారు..ఇక్కడ పలు శాఖల అధికారులు ఉన్నారు.



## పోలీసుల స్నేహ పూర్వక విధానం

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 23: రాజన్న సిరిసిల్ల జిల్లా లోని పోలీసుల పారదర్శక పనితీరు విధానం వలన ప్రజలలో పోలీసుల పై విశ్వాసం పెరిగింది. జిల్లాలో గ్రామస్థాయి లో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారి (వీపీఓ) వ్యవస్థ బలోపేతం చేసి శాంతిభద్రతల పర్య వేక్షణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి విద్యార్థినీ, విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం తో పాటుగా జిల్లాలో అవగాహనా ర్యాలీలు నిర్వహించడం తో పాటుగా 2కే రన్ నిర్వహించడం జరిగింది. 2025 సంవత్సరంలో మహిళా రక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతూ జిల్లా షీ టీం విద్య సంస్థలలో, మహిళలు పని చేసే ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమాల ద్వారా మహిళల్లో, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరిగింది.జిల్లా లోని గ్రామీణ ప్రాంతాలకు సైతం పూర్తి స్థాయి లో పోలీస్ సేవలు విస్తరించాలనే ఉద్దేశ్యం తో జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే, మెసేజ్ యువర్ ఎస్పీ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. వీటి ద్వారా బాధితులు, ఫిర్యాదు దారులు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా పోలీస్ అధికారులను సంప్రదిస్తున్నారు. బాధితులకు సత్వర న్యాయం చేకూరడం తో పాటూ పోలీస్ శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగింది. 2025 సంవత్సరంలో జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామపంచాయితి ఎన్నికలు విజయవంతం చేయడం జరిగింది. గత సంవత్సరంతో పోల్చు కుంటే ఈ సంవత్సరం నేరాలు (14.03శాతం) గణనీయం గా తగ్గడం జరిగిందని జిల్లా ఎస్పి మహేష్ బి గితే తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీ బుగ్గ రాజేశ్వర్ తండా బిఆర్ఎస్ పార్టీ కి చెందినబీ గిరిజన నాయకులు



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 23 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం శ్రీ బుగ్గ రాజేశ్వర్ తండా గ్రామ పంచాయతీ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ కి చెందిన గిరిజన నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ సమక్షంలో ఏఎంసి డైరెక్టర్ ధరావత్ గణపతి నాయక్, జిల్లాకాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి గుగులోత్ అనిల్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా లు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిం చారు, ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ,గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ను చిన్నా భిన్నం చేసి వేల కోట్ల అప్పులు చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తు న్నారని ఇది ప్రజా పాలన అందిస్తున్న పేదల ప్రభుత్వమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన అజ్మీర మోహన్ నాయక్, ప్రకాష్ నాయక్, రాజు నాయక్, బానోత్ నరేష్ నాయక్, మాలోత్ ప్రవీణ్ నాయక్, భూక్య రమేష్ నాయక్, అజ్మీర తిరుపతి నాయక్, గుగులోత్ నరేష్ నాయక్, అజ్మీర గణేష్ నాయక్, ధరావత్ సుధాకర్ నాయక్,గుగు లోత్ మోహన్ నాయక్, నౌషా లాల్ నాయక్ , భాను రవి నాయక్ లు ఉన్నారు, కాంగ్రెస్ పార్టీలో చేరిన గిరిజన నాయకులను సంగీతం శ్రీనివాస్ అభినందించారు

# ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సింగరేణి అభివృద్ధికి ఉద్యోగుల అంకిత భావమే బలం: జీఎం ఎన్.రాధాకృష్ణ**

మందమర్రి డిసెంబర్ 23 (వాయిస్ టుడే): సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ జెండాను ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఉద్యోగులు, సిబ్బందికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ ఉద్యోగుల అంకితభావం, శ్రమ ఫలితంగానే సింగరేణి సంస్థ బొగ్గు వెలికితీతలో సంప్రదాయ స్థాయి నుంచి ప్రపంచ దేశాలకు దీటుగా అత్యాధునిక యంత్రాలను వినియోగించే స్థాయికి ఎదిగిందని అన్నారు. దేశంలోని బహిరంగ గనుల్లో అన్ని బొగ్గు గనులకు పోటీగా సింగరేణి సంస్థ పనిచేస్తోందని పేర్కొన్నారు. ఉత్పత్తి మాత్రమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి కూడా సంస్థ బాధ్యతగా పనిచేస్తోందని తెలిపారు.

2025%-%26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి డిసెంబర్ 17, కంపెనీకి నిర్దేశించిన 48.34 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 41.11 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించి 85 శాతం పురోగతి నమోదు చేసినట్లు తెలిపారు. బొగ్గు మార్కెట్లో పోటీని ఎదుర్కొని నిలబడాలంటే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని, అందుకోసం ప్రతి షిఫ్ట్‌లో యంత్రాలు, కార్మికుల పనిగంటలు పూర్తిస్థాయిలో వినియోగించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సంక్షేమ చర్యల్లో భాగంగా మందమర్రి ఏరియాలో రిటైర్డ్ అయిన 5,976 మంది ఉద్యోగులకు సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డు ద్వారా రూ.8 లక్షల కార్పొరేట్ వైద్య బీమా సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు. అలాగే ఉద్యోగులు సొంత గృహ నిర్మాణానికి తీసుకున్న రూ.10 లక్షల రుణంపై వడ్డీని కంపెనీ భరిస్తోందని, ఇప్పటివరకు 570 మందికి గృహ రుణ వడ్డీ చెల్లించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మందమర్రి ఏరియాలో 110 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని పేర్కొన్నారు. “మన కోసం, మన కంపెనీ కోసం, మన రాష్ట్రం కోసం” అనే భావనతో సమిష్టిగా కృషి చేసి సింగరేణికి బంగారు భవిష్యత్తును అందించాలని ఉద్యోగులను కోరారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియాలో ఉత్తమ అధికారులు, ఎన్సీడబ్ల్యూఏ ఉద్యోగులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సింగరేణి హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ,



ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్. ప్రసాద్, సీఎంఓఏఐ మందమర్రి అధ్యక్షుడు రమేష్, ఏరియా డీజీఎం (పర్సనల్) అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, అన్ని గనుల ఉన్నతాధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

# ద్వేషబావలు లేకుండా మానవజాతి ప్రశాంతంగా ఉండాలి



**క్రైస్తవులకు స్మశానవాటిక స్థలం రేపే సేకరణ, కమినిటీ హాల్‌కి ఇరవై ఐదు లక్షలు కేటాయిస్తాం...**

**హుస్నాబాద్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ముందస్తు క్రిష్టమస్ వేడుకలు...**

**బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...**

హుస్నాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 24 : సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లోని లక్ష్మీ గార్డెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు.మంత్రి పొన్నం ప్రభాకర్ కి క్రైస్తవ మత పెద్దలు ఆశీర్వచనం అందించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరూ బాగుండాలని, శాంతియుతంగా ఉండాలన్నారు.ఒకరినొకరు ప్రేమించు కోవాలని ఏసు ప్రభు జన్మదినాన్ని జరుపుకుంటు న్నామన్నారు. భగవంతుడే స్వయంగా మానవ జన్మఎత్తి ఏసుక్రీస్తు సన్మార్గంలో ఉండాలని బోధనలు చేయడం జరిగిందని,ద్వేషబావలు లేకుండా మానవ జాతి ప్రశాంతంగా ఉండాలని మంచిని ప్రభువు నేర్పారన్నారు.హైదరాబాద్ లో ముఖ్యమంత్రితో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం జరిగిందని,తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ మత విద్వేషాలు లేకుండా ఉందని తెలిపారు. హుస్నాబాద్ లో రేపే శ్మశానవాటికకి సంబంధించిన స్థలం హద్దులు చూపెడతారని, హుస్నాబాద్ లో క్రైస్తవ కమ్యూనిటీ హాల్ కి స్థలం చూపించి భవన నిర్మాణానికి 25 లక్షలు కేటాయిస్తామన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థనలు చేయండన్నారు.గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి అయి కాలువలతో సస్య శ్యామలం కావాలని,మెడికల్ పరంగా పీజీ హాస్పిటల్ తో విద్య, వైద్యం ,ఉపాధి అవకాశాల తో ఇక్కడ బాగుండాలన్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా అందరూ ఆరోగ్యంగా సంతోషంగా ఒకరినొకరు గౌరవించుకుంటూ పండగ జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రేడ్డి, వైస్ చైర్మన్ బంక చందు వివిధ గ్రామాల సర్పంచ్ లు,కాంగ్రెస్ నాయకులు ఫాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## వారం రోజుల్లోపు పాలిస్టర్ వస్త్రం కూలి పెంచ కుంటే అన్ని వస్త్రాల ఉత్పత్తి ని ఆపేసి సమ్మె చేస్తాం

**సిఐటియు తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ డిమాండ్.**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 23బీ రాజన్న సిరిసిల్ల జిల్లా లోని పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్ కార్మికులకు,ఆసాములకు , వార్పిన్, వైపని అనుబంధ రంగాల కార్మికులకు కూలి ఒప్పందం గడువు ముగిసి 20 నెలలు అవుతున్న కూడా కూలీ పెంచ కుండా కార్మికులకు నష్టం జరిగే విధంగా వ్యవహరిస్తున్న యజమానుల మొండి వైఖరిని నిరసిస్తూ వెంటనే కూలి పెంచా లనే డిమాండ్ తో ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో సిరిసిల్ల కొత్త బస్టాండ్ ఏరియాలో గల సినారె కళామందిర్ పక్కనగల పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘ భవనం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.



## అధికారుల నిర్లక్ష్యం రైతుల వ్యవసాయ భూములకు పొంచి ఉన్న ప్రమాదం

**మిషన్ భగీరథ పైపు లైన్ గ్యాస్ కిట్ లీకేజీ పొలాల్లోకి మిషన్ భగీరథ నీరు ...**

**వారం రోజులు గడుస్తున్న పట్టించుకోని అధికారులు ఆవేదనలో రైతులు**

వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 24 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహమ్మద్ పూర్ గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ గ్యాస్ కిట్ లీక్ అవడంతో దాదాపు పది మీటర్ల వరకు గుంత పడడంతోవాటర్ ఫ్లో బయటకు రావడంతో ఆ వాటర్ బయటకు వెళ్లి పొలాల్లోకి చేరడంతో రైతులు తమ భూములు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వారు నాట్లు వేసేందుకుసిద్ధం చేసుకున్నాక మిషన్ భగీరథ పైప్ లీక్ అవ్వడంతో పెద్ద ఎత్తున వాటర్ పొలాల్లోకి ప్రవహించడంతో పంట పొలాల మునిగిపోయాయని దగ్గరలో ఉన్న చెరువు నుండి ఆ వాటర్ బయట పొలాలను కూడా మునిగే పరిస్థితి వచ్చిందని ఇప్పుడు తమ పరిస్థితి ఏంటి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత వారం రోజులు గడిచిన అధికారులు కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఎవరైనా అధికారులు చెప్తే చేద్దాం అని మీనా మేషాలు లెక్కబెడుతున్నారని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు రైతుల ఇంత ఇబ్బంది పడుతున్న కాంట్రాక్టర్ కూడా నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నాడని రైతుల యొక్క జీవితాలతో చెలగాటమాడుతున్న అధికారులపై చర్యలు తీసుకొని మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ ని రిపేర్ చేసి రైతులకు వారి పంట పొలాలను కాపాడుకునే విధంగా సహకరించాలని రైతులు తమ విజ్ఞప్తిని వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ను రిపేర్ చేయకపోతే రైతులం పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీధర్ మరియు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం

**అక్రమంగా చొరబడుతున్నవలసవాదులను వేరు వేయాలి: హిందూ సంఘాల ఐక్యవేదిక..**



హుస్నాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 23: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మంగళవారం రోజున బంగ్లాదేశ్ హిందువులపై జరుగుతున్న దహనకాండపై నిరసనగా స్థానిక బీజేపీ హిందూ సంఘాల ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దగ్గం చేశారు. స్థానిక మల్లెచెట్టు చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ హిందూ సంఘాల నేతలు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై హత్యకాండ కొనసాగుతున్నదని హిందువులను కిరతకంగా చంపుతున్నారన్నారు.మన దేశంలో అక్రమముగా చొరబడుతున్న వలస దారులను ఏరివేయాలన్నారు.హిందువులపై జరుగుతున్న దాడులను హిందువులందరు ఏకమై అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హిందూ సంఘాలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ ప్రార్థనల కోసం ముస్తాబైన గినియర్పల్లి సి.ఎస్.ఐ చర్చి



ఝరాసంగం సంగారెడ్డి జిల్లా (వాయిస్ టుడే) డిసెంబర్23 : మండలఝరాసంగం కేంద్రమైన గినియర్పల్లిలోని సి.ఎస్.ఐ చర్చి క్రిస్మస్ వేడుకల సందర్భంగా పండుగ వాతావరణంతో అలరారుతోంది. యేసు క్రీస్తు జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకుని ప్రార్థనా మందిరం సర్వాంగ సుందరంగా అలంకరించబడింది. చర్చి వెలుపల నుంచి ప్రార్థనా మందిరం లోపల వరకూ రంగురంగుల విద్యుత్ దీపాలు, మెరుస్తున్న నక్షత్రాలు, పూలతోరణాలతో ప్రత్యేక అలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. క్రైస్తవ సోదరులు ప్రతీ ఏడాదిలాగే ఈసారి కూడా శ్రద్ధతో ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీలు, బాణసంచా ఆకృతులు, ఆకర్షణీయ లైటింగ్ చర్చిని మరింత అందంగా మార్చాయి.



## దాతల సహకారంతో 1706 రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమం

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 23: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారం తో 1706 రోజులుగా నిర్వహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగం గా మంగళ వారం రోజున దాతలు అందించిన సహ కారంతో లక్ష్మీగణపతికాంప్లెక్స్,రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్న దాతలు గా పెళ్లిరోజు సందర్భంగా సావనపల్లి లక్ష్మణాచారి జయంతి దంపతులు, పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు శాశ్వత దాతలు గా డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వరరావు స్నేహాలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయి కృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమా లకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




## ఆశాల పోరు బాట బకాయిలు చెల్లించాలని, 18 వేల వేతనం ఇవ్వాలని బీహన్మాజీపేట PHC వద్ద భారీ ధర్నా


**లెప్రసీ సర్వేలు మేం చేస్తాం.. సన్మానాలు మీకా?**
**అదనపు డబ్బులు చెల్లించక పోవడంపై ఆశా కార్యకర్తల ఆగ్రహం**

**హామీలు అమలు చేయాలి - ఆశాలను ఆదుకోవాలి**
**హన్మాజీపేటలో గళమెత్తిన ఆశా కార్యకర్తలు**

**పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని,**
**సెలవులు ప్రకటించాలని ఆశాల నిరసన**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 23శ్రీ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల పరిధిలోని హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా కార్య కర్తలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. వేములవాడ పట్టణంతో పాటు రూరల్ మరియు అర్బన్ ప్రాంతా లకు చెందిన సుమారు 60 మంది ఆశా కార్యకర్తలు ఈ నిరసనలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తారు. ప్రధానంగా డిసెంబర్ నెలలో నిర్వహించే లెప్రసీ సర్వేకు సంబంధించి అదనపు పారితోషికం పై అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం పై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.గత మూడేళ్లు గా లెప్రసీ సర్వేతో పాటు పల్స్ పోలియో, స్థానిక ఎన్నికల డ్యూటీలకు సంబంధించిన బకాయిలు నేటికీ చెల్లించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఆశా కార్యకర్తలకు 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.?రాష్ట్ర వ్యాప్తంగా అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో సర్వేల విషయంలో ఆశాలు గందర గోళాని కి గురవుతున్నారని, అదనపు డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం తమను మోసం చేస్తోందని వారు విమర్శించారు. వీటితో పాటు 2021 నాటి పిఆర్సి ఎరియర్స్ విడుదల చేయాలని, ఏఎన్ఎం శిక్షణ పొందిన వారికి పదోన్నతులు కల్పించాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం 50 లక్షల రూపాయల బీమా మరియు 5 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని వారు కోరారు. ఆదివారాలు, పండుగ రోజుల్లో సెలవులు ప్రకటించాలని, పని భారం తగ్గించి ఆసుపత్రుల్లో ప్రత్యేక రెస్ట్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో మరియు గత సమ్మె సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, లేనిపక్షంలో తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆశా కార్యకర్తలు హెచ్చరించారు.





## రిజిస్ట్రేషన్లశాఖ నిమ్మలంగా ఉండుడే ఆఫీస్‌కి రాకున్నా జీతం పడుడే....

**అడిగేవాళ్లు లేరు చర్యలు తీసుకునే వాళ్ళు లేరు.. ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితి....**

హుస్నాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 23 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని కేంద్రంలోని పాత పురపాలక సంఘంబిల్డింగులో నిర్వహిస్తున్న రిజిస్ట్రేషన్ల ఆఫీసు మంగళవారం ఉదయం 11గంటల 5 2నిముషాలు సమయం గడుస్తున్న గాని ఏ అధికారి గానీ కార్యాలయ సిబ్బంది గానీ ఒక్కరుఇద్దరు తప్ప విధులకు హాజరు కాలేదు. ఖాళీ కుర్చీలు మాత్రమే దర్శన మిస్తున్నాయి.ఒక అటెండర్ ఇంకొక ఉద్యోగి మాత్రమే కార్యాలయంలో హాజరైనారు. సమాధానం అడిగితేఅధికారులు సిబ్బంది వస్తున్నారని ఇంకా రాలేదని సమాధానం ఇవ్వడంతో సబ్ రిజిస్టర్ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఎవరూ సిబ్బంది లేకపోవడంతో ప్రజలు తిరిగి వెళ్ళిపోతున్నారు. , ఆదివారం సెలవు కావడంతో సోమవారం మంగళవారం కూడా సెలవు అనుకున్నారో ఏమో మరి ఎవరు అడిగేది మనల్ని అని అనుకున్నారో కానీ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న రిజిస్ట్రేషన్ల శాఖ ఉద్యోగులు ఎవరు కూడా మధ్యాహ్నం వరకు విధులకు హాజరు కాలేదు.రోజు కూడా అడిగే వాళ్ళు లేరనే ధీమాతో రిజిస్ట్రేషన్ల శాఖలో సిబ్బంది ఎవరు కూడా విధులకు హాజరుకావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి సబ్ రిజిస్టర్ ప్రతిరోజు ఇలాగే ఆఫీసుకు లేటుగా వస్తారని ఆరోపణలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి రిజిస్ట్రేషన్ల కోసం వివిధ పనుల నిమిత్తం ఆఫీస్ కి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు వారి మాటల్లో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వముచే జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు విధులకు హాజరుకాని సిబ్బందిమరియు అధికారులపై జిల్లా కలెక్టర్, జిల్లా సబ్ రిజిస్టర్అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## వీరవల్లీ గ్రామంలో కలపాల శ్రీధర్ ( రాజబాబు ) ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

బాపులపాడు వీరవల్లి పంచాయతీ నారాయణపురంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కలపాల శ్రీధర్ (రాజబాబు) ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ నాయకుడు యార్లగడ్డ సతీష్ హాజరయ్యారు.. టీడీపీ రాష్ట్ర నాయకులు గుండపనేని ఉమా వరప్రసాద్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర మహిళ నాయకురాలు మూల్పూరి సాయి కల్యాణీ, గ్రామ సర్పంచ్ పిల్లా అనిత, గ్రామ పార్టీ అధ్యక్షుడు అమృతవల్లి సూర్యనారాయణ, వీరవల్లి %ూాజూ% ఛైర్మన్ కలపాల నాని బాబు, తెలుగు యువత కార్యదర్శి మండాది రవీంద్ర నారాయణపురం గ్రామస్తులతో కలిసి ఉత్సాహంగా క్రిస్మస్ కేకు కట్ చేశారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వమించారు క్రిస్మస్ పండుగను కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో నారాయణపురం, లంబాడీ పేటకి చెందిన మొత్తం 315 మంది మహిళలు చీరలు పంపిణీ చేశారు. అనంతరం విచ్చేసిన అతిధులు మాట్లాడుతూ లోకానికి శాంతి, సహనం, ప్రేమ బోధించిన ఏసు క్రీస్తు జన్మదిన వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపు కుంటున్నారని అన్నారు.. క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సోదరభావం, త్యాగం వంటి విలువలను సమాజానికి గుర్తు చేస్తుందని అన్నారు యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమని, అన్ని మతాలూ మానవత్వం, ఐక్యతను చాటుతాయని పేర్కొన్నారు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఇంచార్జి కలెక్టర్.**

**క్రిస్మస్ సెలబ్రేషన్స్, విందు.**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 23బీ ముందస్తు క్రిస్మస్ వేడుకలు సిరిసిల్ల లో ఘనంగా నిర్వహించారు. పట్టణం బీవై నగర్ లోని బేతెస్థా బాప్టిస్ట్ చర్చి ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యం లో క్రిస్మస్ సెలబ్రేషన్స్, విందు వేడుకలు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. క్రిస్మస్ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి రూ. రెండు లక్షలు మంజూరు చేసిందని వెల్లడించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన చర్చీల్లో రంగులు, విద్యుత్ దీపాల అలంకరణకు రూ.30 వేలు మంజూరు చేస్తుందని తెలిపారు. పండుగ నేపథ్యంలో ప్రేమ, సంతోషం పంచాలని పేర్కొన్నారు. అందరికీ ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, పలు చర్చిల ఫాదర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో సాయి గీతాంజలి స్కూల్ విద్యార్థుల పతకాల ప్రభంజనం

కృష్ణా జిల్లా-గన్నవరం: విశాఖపట్నం గాజువాక లోని ద్రోణంరాజు కళ్యాణ మండపంలో జరిగిన 14%ష్ర% ఏ పి స్టేట్ వడొకై కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో కృష్ణా జిల్లా తరుపున హనుమాన్ జంక్షన్ సాయి గీతాంజలి స్కూల్ విద్యార్థులు సబ్ జూనియర్ కుమిటీ బాలురు విభాగం లో కట్టా మనోజ్(11) గోల్డ్ మెడల్, జలసూత్రం కృపా శేఖర్(12) సిల్వర్ మెడల్, జంజానం ప్రజ్వల్ సాయి రామ్ (10) బ్రాంజ్ మెడల్, మెరుగుబోయిన రామ్ కిరణ్ (14) బ్రాంజ్ మెడల్ అదేవిధంగా కటాస్ విభాగం లో కట్టా మనోజ్(11) గోల్డ్ మెడల్, జంజానం ప్రజ్వల్ సాయి రామ్ (10) సిల్వర్ మెడల్, మెరుగుబోయిన రామ్ కిరణ్ (14) బ్రాంజ్ మెడల్, జలసూత్రం కృపా శేఖర్(12) బ్రాంజ్ మెడల్ సాధించారు. బాలికల విభాగం లో ఉప్పు జాహ్నవి(14) కటాస్ మరియు కుమిటీ రెండు విభాగాలలో బ్రాంజ్ మెడల్ సాధించిందని మార్షల్ ఆర్ట్స్ కోచ్ కట్టా సుధాకర్ తెలియజేశారు. స్కూల్ విద్యార్థులు చదువే కాకుండా మనోవికాశానికి తోడ్పడే క్రీడా రంగంలో కూడా ముందంజ లో ఉండాలని దానికి ప్రోత్సహించిన విద్యార్థుల తలిదండ్రులను అభినందిస్తూ ఓవరాల్ ఛాంపియన్ షిప్ లో కృష్ణా జిల్లా తరుపున ఆడిన వడొకై సౌత్ ఇండియా ప్రెసిడెంట్ గంటా నూకరాజు టీం రెండొవ స్థానాన్ని కైవసం చేసుకుందని తెలియచేయడానికి సంతోషిస్తున్నానని భారత్ వడొకై ప్రెసిడెంట్ సి హెచ్ సతీష్ కుమార్ తెలియజేశారు.

# ఓటరు జాబితా సవరణ, మ్యాపింగ్ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి

**సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ ం 15 రోజుల్లో పూర్తి చెయ్యాలి**

**తాసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 23: జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ, డేటా మ్యాపింగ్ పనులను నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐటీడీఏ పీవో రాహుల్, అన్ని మండలాల తహసీల్దార్లతో ఓటరు జాబితా సవరణ, మ్యాపింగ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ, సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూసేకరణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో ఉన్న డూప్లికేట్ ఎంట్రీలు, , బ్లర్ ఫోటోలు, ఇతర లోపాలను గుర్తించి నిబంధనల ప్రకారం సరిదిద్దాలని సూచించారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) సమన్వయంతో పని చేసి ఖచ్చితమైన ఓటరు జాబితాను రూపొందించాలని ఆదేశించారు.

ఎఈఆర్ఓలు తమ పరిధిలో పూర్తి బాధ్యత తీసుకుని, బీఎల్ఓలకు రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన నిర్వహించి ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించి మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న హౌస్ నంబర్, పేరు, ఈపిక్ నంబర్ సెర్చ్ ఆప్షన్లు డేటా మ్యాపింగ్‌ను సులభతరం చేస్తున్నాయని తెలిపారు. అవసరమైన చోట్ల అదనపు సిబ్బంది, కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

రేపు అన్ని మండలాల్లో తహసీల్దారులు ఒకటి ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రం, మరొకటి తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాన్ని ఎంపిక చేసి మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే జిల్లా స్థాయికి తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా మ్యాపింగ్ పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితా మ్యాపింగ్‌ను 15 రోజుల్లోపు పూర్తి చేయాలని, అత్యంత జాగ్రత్తగా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అలసత్వం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణను 15 రోజుల్లోపు పూర్తి చేయాలని కలెక్టర్ తహసీల్దారులను ఆదేశించారు. ఈ కెనాల్ కోసం అన్నపురెడ్డిపల్లి, బూర్గంపాడు, అశ్వాపురం, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట, జూలూరుపాడు, కొత్తగూడెం, ములకలపల్లి, పాల్వంచ, సుజాతనగర్ మొత్తం 11 మండలాల్లో అవసరమైన భూసేకరణకు సంబంధించిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సర్వేయర్లు ప్రతిరోజూ ఏ మండలాల్లో ఎంతవరకు సర్వే పూర్తయిందో పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి చర్ల, దుమ్ముగూడెం, మణుగూరు మండలాల్లోని 30 గ్రామాల్లో భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సీతారామ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ, సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూసేకరణ పనులను భద్రాచలం సబ్ కలెక్టర్ పర్యవేక్షించాలని సూచించారు.తహసీల్దార్లు తమ పరిధిలోని పీపీసీ కేంద్రాలు, రైస్ మిల్లులను నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన అశ్వారావుపేట చెక్‌పోస్ట్ వద్ద ఇసుక, ధాన్యం అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు 'మన ఇసుక మన వాహనం' కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని తహసీల్దారులను ఆదేశించారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్, భూసేకరణ సిబ్బంది యాసీన్, ఎన్నికల శిక్షకుడు సాయికృష్ణ, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సచ్చినా భూములు ఇవ్వం

**మక్తకంఠంతో తేల్చిన ఎల్గోయి రైతులు**


**ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడి.. నచ్చజెప్పినా సంతకాలు పెట్టని రైతలు**



ఝరాసంగం సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 23: చావనైనా చస్తాం గాని భూములు మాత్రం ఇవ్వమని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంఎల్గోయి రైతులు మక్తకంఠంతో తేల్చి చెప్పారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ పెట్టుబడులు ఉత్ప దాకా మండలి (నిమ్జ్) రెండో విడత భూ సేకరణలో భాగంగా

ఎల్గోయి గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ లక్ష్మీబాయి అధ్యక్షతన ఈరోజు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్ష్మి తహసిల్దార్ తిరుమల రావు స్థానిక రెవెన్యూ అధికారులు హాజరుయ్యారు గ్రామంలో రెండో విడత భూ సేకరణలో 103 మంది రైతులకుగాను 195 ఎకరాల భూసేకరణ అభిప్రాయ సేకరణకు వచ్చిన అధికారులను రైతులు నిలదీశారు . గతంలో గ్రామంలో 1800 ఎకరాలకు పైగా భూమిని పరిశ్రమల కోసం ప్రభుత్వం తీసుకొని ఇచ్చిన హామీలు నెరవేంచలేదన్నారు. మేము ప్రాణాలైనా అర్పిస్తాం భూములు మాత్రం ఇచ్చేది లేదని. తేల్చి చెప్పారు. సభ అనంతరం తహసిల్దార్ తిరుమల రావు సభ మినిట్స్ రైతులకు వివరించారు. రైతులకు ఎంత నచ్చి చెప్పిన ఒక్క రైతు సైతం సంతకం పెట్టలేదు జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు ఆధ్వర్యంలో భారీగా పోలీస్ బందోబస్తు నిర్వహించారు

## సాగర్ విద్యుత్ శాఖ ఏఈగా మాధవ చారి



నాగార్జునసాగర్ డిసెంబర్ 23 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ విద్యుత్ శాఖ ఏ,ఈ గా ఎం.మాధవ చారి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఏఈ బదిలీపై వెళ్లడంతో,మాధవ చారిని నూతన ఏఈగా నియమించరు,గతంలో మిర్యాలగూడ ఎం.ఆర్.టి విభాగంలో సబ్ ఇంజనీర్‌గా సమర్ధవంతంగా విధులు నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించిన శాఖ,అసిస్టెంట్ ఇంజనీర్‌గా పదోన్నతి కల్పిస్తూ సాగర్‌కు బదిలీ చేసింది.ఈ మేరకు ఆయన మంగళవారం తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు,బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా, మెరుగైన సేవలందించడమే తన ప్రాధాన్యమని తెలిపారు. కార్యాలయంలో సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది,ఇతర నేతలు నూతన ఏఈ మాధవ చారికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామీణ పేదల పొట్టగొట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలి

**ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా వామపక్షాల నిరసన**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 23: గ్రామీణ పేదల పొట్టగొట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని వామపక్షాల నాయకులు పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రాంజీ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో జీవో కాపీలను దద్దం చేసి నిరసన తెలియజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కందగట్ల సురేందర్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఊక్లా మాట్లాడుతూ గ్రామీణ పేదలకు పని హక్కును గ్యారెంటీ చేసే ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు నష్టం చేసే రాంజీ అనే సంక్షేమ పథకాన్ని తీసుకొచ్చిందని విమర్శించారు. తన అధికారాన్ని ఉపయోగించుకొని బిజెపి క్రమంగా వారి ఎజెండాలను అమలు చేస్తోందని జాతీయ ఉద్యమ నాయకుల పేర్లను పూర్తిగా తొలగించే కుట్రలు చేస్తుందని అందులో భాగమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేస్తుందని ఆరోపించారు. గాంధీ పేరు ఇష్టం లేకనే మోడీ ప్రభుత్వం మొత్తం పథకాన్ని రద్దు చేస్తుందని దీనివలన గ్రామీణ పేదలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం వలన వ్యవసాయ సీజన్ లేని సమయంలో కూలీలు మాత్రమే కాకుండా రైతులు మరియు అన్ని తరగతుల బలహీన వర్గాల ప్రజలు ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని ఇది గ్రామాల్లో ప్రజలు వలసలు పోకుండా స్థానికంగానే పనిచేసుకునే పరిస్థితి కల్పించిందని అన్నారు. యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు వామపక్షాలు పార్లమెంట్లో ఆందోళన చేసి గ్రామీణ పేదలకు రక్షణగా ఉపాధి హామీ పథకాన్ని సాధించారని కానీ నేటి బిజెపి ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దుచేసి మతకోణంలో రాంజీ పేరు కలిసి వచ్చే విధంగా కొత్త సంక్షేమ పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. పేదల కడుపు నింపాల్సిన ప్రభుత్వం తమ సొంత ఎజెండాను అమలు చేయడం కోసం వారి పొట్ట కొడుతుందని దుయ్యబట్టారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేస్తే కేంద్ర బిజెపి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవడానికి పేదలను సమీకరించి వాము పక్షాల ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు భూక్య రమేష్ మాచర్ల శ్రీను ధర్మ అభిమన్యు నాగకృష్ణ యూసఫ్ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

